@vaartanews @mvnewstv www.mivaartanews.com
TGBIL/25/A0512
మన వార్త
AP EDITION
ప్రతి అక్షరం... ప్రజల కోసం
విజయవాడ
శుక్రవారం 25 సెప్టెంబర్ 2026
సంపుటి : 2
సంచిక : 260
పేజీలు : 8 వెల : 5/-




తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం. వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న మీ వార్తన్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రికకు విలేకరులు కావలెను
ఆసక్తి అనుభవం కలిగిన వారు సంప్రదించగలరు.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారీగా ఆర్సీ ఇంచార్జీలు, మండలాల వారీగా విలేకరులు కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం ఉంటుంది

SIMULTANEOUSLY PRINTED AT HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL

# నవంబర్‌లో విశాఖ సదస్సు




- దేశ, విదేశాల్లో ఏపీ ప్రభుత్వ రోడ్‌షోలు.. సీఎం చంద్రబాబు కొత్త వ్యూహం
- విశాఖలో జరగనున్న భాగస్వామ్య సదస్సు-2026పై సీఎం చంద్రబాబు సమీక్ష
- సదస్సుకు ముందు 5 ప్రాంతాల్లో రీజనల్ కాన్ఫరెన్సులు నిర్వహించాలని ఆదేశం
- ఎంఎస్‌ఎంఈలకు ప్రాధాన్యతనిస్తూ 30 నియోజకవర్గాల్లో పార్కులకు శంకుస్థాపన
- పాత ఎంవోయూలను వేగంగా కార్యరూపం దాల్చాలని అధికారులకు సీఎం నిర్దేశం

**అమరావతి**

రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా, పారిశ్రామికవేత్తల్లో నూతనోత్సాహం నింపేలా విశాఖపట్నంలో నిర్వహించనున్న 'సీఐఐ భాగస్వామ్య సదస్సు-2026'ను ప్రతిష్టాత్మకంగా చేపట్టాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ఈ సదస్సు కేవలం ఒప్పందాలకే పరిమితం కాకుండా, ఆంధ్రప్రదేశ్ బ్రాండ్‌ను ప్రపంచానికి చాటిచెప్పేలా ఉండాలని స్పష్టం చేశారు. నవంబర్ 12, 13 తేదీల్లో విశాఖలో జరగనున్న ఈ సదస్సు సన్నాహకాలపై గురువారం సచివాలయంలో ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. సదస్సుకు ముందు రాష్ట్రంలోని - మిగతా3లో



## ఎంత అధికారం వచ్చినప్పటికీ సేవా మార్గాన్ని వీడం

- సేవా సంకల్ప్ యాత్రలో పాల్గొన్న వారితో సంభాషించిన ప్రదాని మోదీ
- సేవనే తమ పాలన, విలువలకు కేంద్రబిందువన్న ప్రధాని
- ప్రజలకు సేవ చేయడమే తమ ప్రాథమిక లక్ష్యంగా ఉండాలి
- ప్రజలకు సేవ చేస్తే, ఆ సేవే సందేశంగా మారుతుంది

2

# ఉత్తరాంధ్రలో భారీ వర్షాలు




- పొంగిపొర్లిన వాగులు, వంకలు
- స్తంభించిన రాకపోకలు
- ఉత్తరాంధ్రను భారీ వర్షాలు ముంచెత్తాయి
- ఎడతెరిపిలేని వానలతో జనజీవనం స్తంభించింది
- వాగులు, గెడ్డలు పొంగిపొర్లడంతో గ్రామాలకు రాకపోకలు నిలిచాయి.
- ఉత్తరాంధ్రలో భారీ వర్షాలకు స్తంభించిన జనజీవనం

**అమరావతి**

తీవ్ర వాయుగుండం ప్రభావంతో ఉత్త రాంధ్రను భారీ వర్షాలు ముంచెత్తాయి. ఎడతెరిపిలేని వానలతో జనజీవనం స్తం భించింది. వాగులు, గెడ్డలు పొంగిపొ ర్లడంతో గ్రామాలకు రాకపోకలు నిలిచా యి. విద్యుత్ స్తంభాలు, వృక్షాలు రహదా రులపై కూలడంతో అటు విద్యుత్ సరఫ రాకు, రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడ్డా యి. ఏజెన్సీలోని గ్రామాలను - మిగతా3లో

# హైదరాబాద్ నుంచి నందిగామ వరకే

- 6 వరుసలుగా హైదరాబాద్-విజయవాడ-మచిలీపట్నం హైవే
- విస్తరణలో కీలక ముందడుగు
- హైదరాబాద్-విజయవాడ-మచిలీపట్నం హైవే విస్తరణకు ఎన్‌హెచ్‌ఏఐ టెండర్ నోటిఫికేషన్‌ను జారీ
- హైదరాబాద్- విజయవాడ-మచిలీపట్నం జాతీయ రహదారి (ఎన్‌హెచ్-65) 4 నుంచి 6 వరుసలుగా విస్తరించనున్నారు



**హైదరాబాద్/విజయవాడ**

హైదరాబాద్- విజయవాడ-మచిలీపట్నం నేషనల్ హైవే (ఎన్‌హెచ్-65) 4 నుంచి ఆరు వరుసలుగా విస్తరించేందుకు కీలక ముందడుగు పడింది. ఇందులో భాగంగానే హైదరాబాద్ నుంచి నందిగామ వరకు, విజయవాడ నుంచి మచిలీపట్నం వరకు రెండు ప్యాకేజీలుగా బిడ్‌లను ఆహ్వానిస్తూ ఎన్‌హెచ్‌ఏఐ బుధవారం టెండర్ నోటిఫికేషన్?ను జారీ చేసింది. అయితే ఈ పనులకు సెంట్రల్ ఎకనమిక్ ఎఫైర్స్ కేబినెట్ కమిటీ ఆమోదం లభించాల్సి ఉంది. - మిగతా3లో

## సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌పై అభిశంసనకు సిద్ధమైన విపక్షాలు



- పార్లమెంటులో తీర్మానం పెట్టేందుకు సన్నాహాలు!
- పార్లమెంటులో తీర్మానం తెచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం
- ఎన్నికల కమిషన్‌లో భిన్నాభిప్రాయాల అంశం తెరపైకి రాగా విపక్షాల నిర్ణయం!

2



## మోదీ, అమిత్ షా, సీఈసీ దేశ ద్రోహులు

- జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాల్సిందే
- సీఈసీ జ్ఞానేశ్‌కుమార్ అంశంపై ప్రెస్‌మీట్ నిర్వహించిన రాహుల్‌గాంధీ
- సీఈసీ చేసిన పని భారత దేశానికి వ్యతిరేకమైన చర్యగా అభివర్ణించిన కాంగ్రెస్ అగ్రనేత
- రాజ్యాంగంపై దాడులు చేస్తున్నప్పటికీ ఆయన్ను వారు కాపాడుతున్నారు

2

## కాక్రోచ్ పార్టీ 48 గంటల అల్టిమేటం

- సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌పై పెరుగుతున్న ఒత్తిడి
- ఈసీలో విభేదాల వ్యవహారంతో రాజకీయ దుమారం
- సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామాకు సీజేపీ 48 గంటల గడువు
- రాజీనామా చేయకపోతే దేశవ్యాప్త ఆందోళన చేపడతామని హెచ్చరిక
- రానున్న అసెంబ్లీ ఎన్నికలను నిలిపివేయాలని డిమాండ్
- ఇప్పటికే విపక్షాల విమర్శల నేపథ్యంలో పెరిగిన ప్రాధాన్యం

2



# గుజరాత్‌తో ఏపీ భాగస్వామ్యం

- గుజరాత్ సీఎం భూపేంద్ర పటేల్‌తో నారా లోకేశ్ భేటీ..
- రెండు రాష్ట్రాల మధ్య 'కోస్ట్ టు కోస్ట్' కారిడార్
- ఏపీ, గుజరాత్ మధ్య 'కోస్ట్ టు కోస్ట్' వాణిజ్య కారిడార్ ఏర్పాటుపై చర్చ
- గిఫ్ట్ సిటీ తరహాలో వైజాగ్, అమరావతిలో బిజినెస్ డిస్ట్రిక్టుల అభివృద్ధికి సహకారం కోరిన లోకేశ్




**అమరావతి**

ఆంధ్రప్రదేశ్, గుజరాత్ రాష్ట్రాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని బలోపేతం చేసే దిశగా కీలక అడుగు పడింది. గుజరాత్ రాజధాని గాంధీనగర్‌లో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్‌తో ఏపీ ఐటీ, మానవ వనరుల శాఖల మంత్రి నారా లోకేశ్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రెండు తీరప్రాంత రాష్ట్రాల పరస్పర సహకారంతో దేశాభివృద్ధికి దోహదపడే పలు కీలక ప్రతిపాదనలను ఆయన ముఖ్యమంత్రి ముందుంచారు. ముఖ్యంగా, గుజరాత్ పశ్చిమ తీరాన్ని, ఆంధ్రప్రదేశ్ తూర్పు తీరాన్ని కలుపుతూ 'కోస్ట్ టు కోస్ట్' వాణిజ్య కారిడార్ ఏర్పాటు ఆవశ్యకతను లోకేశ్ నొక్కిచెప్పారు. ఈ భేటీలో మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ.. దేశ ఆర్థిక ప్రగతిలో కీలకమైన తీరప్రాంత రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, గుజరాత్ - మిగతా3లో




## బీజేపీలో భారీ సంస్థాగత మార్పులు

- తెలుగు రాష్ట్రాల బీజేపీ ప్రధాన కార్యదర్శిగా మధుకర్..
- తెలంగాణ సంయుక్త ప్రధాన కార్యదర్శిగా దశరథ్
- ఏపీ, తెలంగాణ సంస్థాగత ప్రధాన కార్యదర్శిగా మధుకర్ నియామకం
- తెలంగాణ సంయుక్త ప్రధాన కార్యదర్శిగా దశరథ్ బాధ్యతలు

ఆంధ్రప్రదేశ్‌తో సహా 5 రాష్ట్రాలకు జాతీయ సంయుక్త ప్రధాన కార్యదర్శిగా శివప్రకాశ్

- దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాలకు కొత్త సంస్థాగత ప్రధాన కార్యదర్శుల నియామకం::

2

# వర్షపు నీరు వృథా కానీయొద్దు

- ప్రవాహాలతో రిజర్వాయర్లు, చెరువులు నింపాలి
- వర్షాలు, నీటి ప్రవాహాలపై ఆర్టీజీఎస్ సమీక్షలో సీఎం చంద్రబాబు
- కృష్ణా, గోదావరి డెల్టాలోని రిజర్వాయర్లతో పాటు పరిధిలో ఉన్న వివిధ నీటి వనరుల్ని కూడా నింపాలని స్పష్టం



**అమరావతి**

వర్షాల కారణంగా వస్తున్న ప్రవాహాలతో రాష్ట్రంలోని అన్ని నీటి వనరుల్ని నింపాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. కృష్ణా, గోదావరి డెల్టాలోని రిజర్వాయర్లతో పాటు పరిధిలో ఉన్న వివిధ నీటి వనరుల్ని కూడా నింపాలని స్పష్టం చేశారు. రియల్‌టైమ్ గవర్నెన్స్ కేంద్రంలో వివిధ శాఖల ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షలో ఏఐ ఆధారిత సాంకేతికత వినియోగం, డేటా అనలిటిక్స్, ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనే వ్యూహాలతో పాటు రాష్ట్రవ్యాప్తంగా వర్ష ప్రభావంపై సీఎం చర్చించారు. తీవ్ర - మిగతా3లో

# మోదీ, అమిత్ షా, సీఈసీ దేశ ద్రోహులు

దేశంలో ఓటు హక్కును, ఎన్నికల ప్రక్రియను నాశనం చేసిన ప్రధాని నరేంద్ర మోదీ, హోంమంత్రి అమిత్ షా, ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ 'దేశద్రోహులు' అని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. దేశానికి వారు చేసిన ద్రోహానికి మోదీ, అమిత్ షాపై విచారణ జరిగి తీరుతుందని స్పష్టం చేశారు. సీఈసీ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. దేశంలో 2024 తర్వాత జరిగిన సార్వత్రిక, అసెంబ్లీ ఎన్నికలన్నీ రిగ్గింగ్ అయ్యాయని రాహుల్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్‌కుమార్‌పై ఇతర కమిషనర్లు చేసిన ఆరోపణలపై రాజకీయంగా పెను దుమారం రేగుతున్న వేళ.... కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ దిల్లీలో మీడియా సమావేశం నిర్వహించారు. సీఈసీ జ్ఞానేశ్‌కుమార్ దేశానికి వ్యతిరేకంగా పని చేస్తున్నారని ఆరోపించారు. జ్ఞానేశ్‌కుమార్‌ను ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఎంపిక చేశారన్న రాహుల్ రాజ్యాంగంపై దాడులు చేస్తున్నప్పటికీ ఆయన్ను వారు కాపాడుతున్నారని ఆరోపించారు. 2024 ఎన్నికలకు ముందు సీఈసీపై చట్టప్రకారం ఎలాంటి చర్యలు తీసుకోకుండా ఓ చట్టం తెచ్చారని రాహుల్ వెల్లడించారు. ఆ తర్వాత జరిగిన ఎన్నికలన్నీ రిగ్గింగ్ అయ్యాయని రాహుల్ ఆరోపించారు. ఈ క్రమంలో ఓటు చోరీ.. చివరకు చట్టం చోరీగా మారుతోందని పేర్కొన్నారు. బీజేపీ 30 నుంచి 50 ఏళ్లపాటు అధికారంలో ఉంటుందని మోదీ, అమిత్ షా చెబుతున్నారని రాజకీయాల్లో ఏ నాయకుడు కూడా ఇలా చెప్పరని వివరించారు.



"నేను ఓ రాజకీయ కుటుంబంలో 50ఏళ్లకుపైగా ఉన్నాను. ఏ ప్రజాస్వామ్య వాతావరణంలోనైనా పనిచేసే రాజకీయ నేత ఇలాంటి ప్రకటన చేయలేరు. ఎందుకంటే దేశంలో ప్రభుత్వ వ్యతిరేకత అనే కీలక శక్తి ఉంది. ఏ ప్రభుత్వంపైనైనా వ్యతిరేకత మొదలవుతుంది. అది ఎవరినీ విడిచిపెట్టదు. ఇందిరాగాంధీ బంగ్లాదేశ్ యుద్ధంలో గెలిచి ప్రజాదరణలో శిఖరాగ్రంలో ఉన్నప్పుడు కూడా ఒకటి రెండేళ్లలోనే తీవ్రమైన వ్యతిరేకతను ఎదుర్కొన్నారు. అలాంటి పరిస్థితే ఎందరో నేతలు ఎదుర్కొన్నారు. కాంగ్రెస్ నేతలతోపాటు ప్రాంతీయ పార్టీలకు కూడా అది జరిగింది. కానీ, ఏవో కారణాల వల్ల నరేంద్రమోదీకి గానీ, అమిత్ షాకు గానీ, బీజేపీకి గానీ అలాంటి పరిస్థితి ఎదురుకావటం లేదు. నేను గాలిలో మాటలు చెప్పటం లేదు. ఆధారాలతోనే చెబుతున్నాను. ఇది 100శాతం నిజం అని నిరూపించటానికి ఇప్పటికే తగినంత సమాచారం ఉంది. దేశ ఎన్నికలు, లోక్‌సభ ఎన్నికలు, 2024 ఎన్నికలు, శాసనసభ ఎన్నికలు.. అన్నీ కూడా రిగ్గింగ్ అయ్యాయి. ఈ కుట్రలో.. ఆ జాబితాలో అగ్రస్థానంలో ఉన్న వ్యక్తులనే మనం కుట్రదారులుగా పరిగణించాలి"

**ప్రజాస్వామ్యం ధ్వంసం అవుతుంటే చూస్తూ ఊరుకోబోం**

ఓటు చోరీ ద్వారా ఎన్నికైన ఎంపీలు చేసే చట్టాలు అక్రమమని రాహుల్ పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియనే దొంగిలిస్తున్న మోదీ, అమిత్‌షాపై విచారణ జరగాలన్న ఆయన, ప్రజాస్వామ్యం ధ్వంసం అవుతుంటే చూస్తూ ఊరుకోబోమని తేల్చిచెప్పారు. కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ ఎంపిక ప్రక్రియ ప్రభుత్వ నియంత్రణకు అతీతంగా ఉండాలని తాను చేసిన సూచనను మోదీ సర్కార్ బుట్టదాఖలు చేసిందని రాహుల్‌గాంధీ ఆరోపించారు. మోదీ సర్కార్ చేస్తున్న నేరంపై పోరాటం చేస్తామని ప్రకటించారు. దేశంలో అధికార వ్యతిరేకత అనే ఒక ప్రాథమిక శక్తి ఉంటుందని, అది తిరగబడటం మొదలుపెడితే ఎవరినీ వదిలిపెట్టదని స్పష్టం చేశారు. "జ్ఞానేష్ కుమార్ తక్షణమే రాజీనామా చేయాలి. మీరు చేసిన ఈ పని దేశానికి వ్యతిరేకంగా చేసిన ద్రోహం. ఇది కేవలం ఏదో చిన్న ఎన్నికల రిగ్గింగ్ కాదు. ఇది దేశ రాజ్యాంగంపై జరిగిన దాడి. మనదేశ న్యాయ వ్యవస్థపై జరిగిన దాడి. పైగా ఓటు హక్కును రక్షించాల్సిన బాధ్యత గల వ్యక్తి మీరే. దేశంలో ప్రజాస్వామ్యం నాశనమవుతుంటే మేం మౌనంగా కూర్చోం. అందుకు బాధ్యులైన వారికి కచ్చితంగా శిక్ష పడుతుంది. ఈరోజు కాకపోతే రేపు, రేపు కాకపోతే ఎల్లుండి అయినా సరే వారు శిక్ష అనుభవించక తప్పదు"

# సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌పై అభిశంసనకు సిద్ధమైన విపక్షాలు

ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ ( స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ప్రక్రియకు సంబంధించి కేంద్ర ఎన్నికల సంఘం పనితీరుపై విపక్షాలు తీవ్ర స్థాయిలో మండిపడుతున్నాయి. ఈ క్రమంలో భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌పై అభిశంసనకు సిద్ధమయ్యాయి. ఎన్నికల సంఘంలోనే విభేదాలు ఉన్నట్లు జాతీయ మీడియాల్లో వస్తున్న వరుస కథనాల నేపథ్యంలో ఆయనను తొలగించాలని కోరుతున్నాయి. ఈ మేరకు పార్లమెంట్ ఉభయ సభల్లో తీర్మానం ప్రవేశపెట్టేందుకు విపక్షాలు సిద్ధమవుతున్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. ప్రస్తుతం ఈ అభిశంసన తీర్మానం నోటీసులకు సంబంధించి ముసాయిదా రూపొందించే పనిలో ఉన్నారని, న్యాయ నిపుణుల పరిశీలన తీసుకొని ఒకటి రెండు వారాల్లోగా లోక్‌సభ, రాజ్యసభల్లో నోటీసులు ఇవ్వనున్నట్లు సమాచారం. దీనికి సంబంధించి కాంగ్రెస్ ఇతర ప్రతిపక్ష పార్టీలతో సంప్రదింపులు జరుపుతున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి.

ప్రధానంగా సర్ ప్రక్రియ చుట్టూ తలెత్తిన వివాదాలే ఈ పరిణామానికి కారణంగా నిలిచాయి. ఎస్ఐఆర్‌కు సంబంధించిన నిర్ణయాలు, ఓటర్ల నమోదు, పేర్ల తొలగింపు, పునరుద్ధరణ వంటి అంశాలపై ఎన్నికల కమిషన్‌లోనే భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయని ఇటీవల మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్ రిపోర్ట్ ప్రకారం– ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి గత 10 నెలల వ్యవధిలోనే ఎస్ఐఆర్‌కు సంబంధించిన నిర్ణయాలపై కనీసం 14 సార్లు అభ్యంతరం వ్యక్తం చేసినట్లు పేర్కొంది. ఇంకా కొన్ని సౌకర్యాలకు సంబంధించిన యాక్సెస్ కోసం గోవా చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్, దిల్లీలోని ఎన్నికల సంఘం అధికారులను 7 రోజుల్లో 8 సార్లు సంప్రదించినప్పటికీ స్పందన రాలేదని మరో నివేదికలో తెలిపింది. ఈ నేపథ్యంలోనే ఎన్నికల సంఘం పనితీరుపై



కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రతిపక్షాలు తీవ్ర విమర్శలు చేస్తున్నాయి.

**సీఈసీపై తృణమూల్ ఎంపీ ఫిర్యాదు**

మరోవైపు తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ మహువా మొయిత్రా గురువారం దిల్లీలోని పార్లమెంట్ స్ట్రీట్ పోలీస్ స్టేషన్‌లో సీఈఓ జ్ఞానేశ్ కుమార్‌పై లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఏకపక్ష నిర్ణయాలు, విధివిధానాల ఉల్లంఘన, ఓటరు జాబితాల్లో మార్పులకు సంబంధించి అవకతవకలకు పాల్పడ్డారంటూ ఆమె ఆరోపణలు చేశారు. సీఈసీ అండ్ ఈసీ యాక్ట్ 2023 సెక్షన్ 16 కింద, ఎన్నికల సంఘంలోని ముగ్గురు కమిషనర్లు కలిసి తీసుకునే ఉమ్మడి నిర్ణయాలకే చట్టపరమైన రక్షణ (ఇమ్యూనిటీ) వర్తిస్తుందని, ఒంటరిగా ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకున్న సీఈసీకి ఈ రక్షణ వర్తించదని ఆమె వాదించారు. కాంగ్రెస్ సీనియర్ నేత ప్రమోద్ తివారీ కూడా ఎన్నికల కమిషన్ తాజా నిర్ణయాలపై తీవ్రంగా విమర్శించారు. సీఈసీపై వస్తున్న ఆరోపణలకు ఎన్నికల కమిషన్ లేదా సీఈసీనే సమాధానం ఇవ్వాల్సి ఉండగా, బీజేపీ నేతలు ఎందుకు స్పందిస్తున్నారని ఆయన ప్రశ్నించారు. మరోవైపు ఎస్ఐఆర్ ప్రక్రియను వెంటనే నిలిపివేయాలని కాంగ్రెస్ ఎంపీ, సీనియర్ నేత రణదీప్ సుర్జేవాలా డిమాండ్ చేశారు. ఎన్నికల కమిషన్‌పై తీవ్ర ఆరోపణలు చేస్తూ సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను తొలగించాలని, ఆయనపై క్రిమినల్ ఇన్వెస్టిగేషన్ చేయాలని కోరారు. ఈ ఎస్ఐఆర్ కారణంగా 19 రాష్ట్రాల్లో ఏకంగా 13 కోట్ల మందిని ఓటరు లిస్ట్ నుంచి తొలగించారని, కర్ణాటకలోనే 1.08 కోట్ల పేర్లు తొలగించారని ఆరోపించారు. మరో 43 లక్షల మందికి నోటీసులు కూడా ఇచ్చారని మండిపడ్డారు. సీఈసీని తొలగించడానికి ప్రతిపక్షాలు సిద్ధపడటం ఇదేం తొలిసారి కాదు. గతంలోనూ ఇది జరిగింది. ఈ ఏడాదే మార్చిలో ఒకసారి, మళ్లీ ఏప్రిల్‌లో కూడా సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను తొలగించాలని నోటీసులు సమర్పించాయి. అయితే అప్పుడు సరైనంత సంఖ్యాబలం లేకపోవడం, ఇతర ప్రక్రియల నేపథ్యంలో అవి తిరస్కరణకు గురయ్యాయి. ప్రస్తుతం మరోసారి ఉభయ సభల్లో నోటీసులు ఇచ్చేందుకు ప్రతిపక్షాలు సిద్ధమవుతున్నాయి.

**అంత సులభమేం కాదు!**

ఇక అత్యున్నత పదవుల్లో ఉన్న వారిని పదవీకాలం పూర్తికాకముందే తొలగించాలనే ప్రతిపాదనను పార్లమెంటులో ప్రవేశపెట్టడాన్ని అభిశంసన తీర్మానం అంటారు. అయితే భారత ప్రధాన ఎన్నికల కమిషనర్‌ను పదవి నుంచి తొలగించాలంటే అనుసరించాల్సిన ప్రక్రియ కూడా చాలా కఠినంగానే ఉంటుంది. పార్లమెంట్ ఉభయసభల్లోకి వచ్చే అభిశంసన నోటీసును ముందుగా లోక్‌సభ స్పీకర్ లేదా రాజ్యసభ ఛైర్మన్ పరిశీలించి, నోటీసును అంగీకరిస్తే వచ్చిన ఆరోపణలపై విచారణకు ప్రత్యేకంగా ఓ కమిటీని ఏర్పాటు చేస్తారు. విచారణ జరిపి, ఆరోపణల్లో నిజం ఉందని నివేదిక ఇస్తేనే పార్లమెంటులో ఓటింగ్ నిర్వహిస్తారు. అక్కడ మళ్లీ మూడింట రెండొంతుల మెజార్టీతో తీర్మానానికి ఆమోదం లభించాలి. ఆ తర్వాత రాష్ట్రపతి ఆమోదం కూడా లభించాలి.

# ఎంత అధికారం వచ్చినప్పటికీ సేవా మార్గాన్ని వీడం

రాజకీయాల్లో ఎంత ఎత్తుకు ఎదిగినా ప్రజాసేవే తమకు ప్రధాన మార్గమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. గుజరాత్ నుంచి ఢిల్లీ వరకు తమ పాలన, విలువలకు సేవే మూలాధారమని చెప్పారు. ఎంత రాజకీయ అధికారం వచ్చినా సేవా మార్గం నుంచి వైదొలగబోమని పేర్కొన్నారు. 'సేవా సంకల్ప్ యాత్ర' భాగంగా వడనగర్ నుంచి ఉత్తర్‌ప్రదేశ్‌లోని వారణాసి వరకు బైక్ యాత్ర చేపడుతున్న సేవా యాత్రికులతో గురువారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడిన సందర్భంగా ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు.

పాలనలో సేవా భావం ఉన్నప్పుడు ప్రతి విధానంలోనూ 'నాగరిక్ దేవో భవ అనే స్ఫూర్తి ప్రతిబింబిస్తుందని ప్రధాని మోదీ అన్నారు. ప్రజలకు సేవ చేయడమే తమ ప్రాథమిక లక్ష్యంగా ఉండాలని యాత్రికులకు సూచించారు. సేవ గురించి కేవలం ప్రసంగాలు చేయడం కాకుండా, తమ ఆచరణ ద్వారా దాని సందేశాన్ని ప్రజలకు అందించాలని మోదీ సూచించారు. ప్రజలకు సేవ చేస్తే, ఆ సేవే సందేశంగా మారుతుందని చెప్పారు. 'సేవా పరోమో ధర్మః' అనే భావనతో ముందుకు సాగాలని యాత్రికులకు పిలుపునిచ్చారు. రాజకీయాల్లో ఎంత అధికారం లభించినా, ఎంత ఉన్నత స్థాయికి చేరుకున్నా, తమ ప్రాథమిక మార్గం మాత్రం సేవగానే ఉండాలని అన్నారు.

**ప్రజల ఆశీస్సులే బలం**

తన జీవిత ప్రయాణానికి ప్రజల ఆశీస్సులే ప్రధాన శక్తిగా నిలిచాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. 'సేవా భావంతో చేసిన పనులను ప్రజలు గుర్తుంచుకుంటారు. సేవ చేసే వారికి ప్రజల ఆశీస్సులు లభిస్తాయి. 2047 నాటికి వికసిత్ భారత్ నిర్మాణంలో యువశక్తి పాత్రను మనం అత్యంత బలంగా ముందుకు తీసుకెళ్లాలి. నేటి యువతరమే వికసిత్ భారత్‌కు నిర్మాతలు, అలాగే ఈ అభివృద్ధి ఫలాలను అత్యధికంగా పొందే లబ్ధిదారులు కూడా వారే. ఈ బాధ్యతను నెరవేర్చాలంటే.. క్షేత్రస్థాయిలో భారతదేశాన్ని తెలుసుకోవడం, అర్థం చేసుకోవడం, ప్రతీ సూక్ష్మాంశాన్ని అనుభూతి చెందడం ఎంతో అవసరం. వివిధ ప్రాంతాలు, విభిన్న సామాజిక వర్గాల ప్రజలను కలవడం, వారి కలలు, ఆకాంక్షలను



తెలుసుకోవడం, వారి మాటలను వినడం లాంటివన్నీ చాలా ముఖ్యం. ఈ క్రమంలో మీ జీవితంలో సేవా సంకల్ప యాత్ర కచ్చితంగా ఒక కీలక పాత్ర పోషించనుంది' అని ప్రధాని మోదీ తెలిపారు. యాత్రలో పాల్గొంటున్న వారిని అభినందిస్తూ, తమ ఆరోగ్యం, భద్రతపై కూడా శ్రద్ధ పెట్టాలని సూచించారు. సేవా కార్యక్రమాలను కొనసాగిస్తూనే ప్రయాణంలో జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.

**20 బృందాలు– 35,500 కిమీ ప్రయాణం**

'సేవా సంకల్ప్ యాత్ర'లో మొత్తం 20 బృందాలు భాగస్వాములవుతున్నాయి. సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 7 వరకు సుమారు 35,500 కిలోమీటర్ల మేర యాత్ర కొనసాగనుంది. వడనగర్ నుంచి వారణాసి అక్కడి నుంచి తిరిగి వడనగర్ వరకు ఈ బృందాలు ప్రయాణించనున్నాయి. ఇది కేవలం మోటార్‌సైకిల్ యాత్ర మాత్రమే కాదని నిర్వాహకులు చెబుతున్నారు. పట్టణాలు, జిల్లాలు, తాలూకాలు, గ్రామాల్లో ఆగుతూ స్థానిక ప్రజలను కలుసుకుని, అక్కడి అవసరాలకు అనుగుణంగా సేవా కార్యక్రమాలు చేపట్టేలా యాత్రను రూపొందించారు. యాత్రలో భాగంగా చెరువులు, ఆలయాలు, పాఠశాలలు, పార్కులు, ఆసుపత్రులు, ఇతర బహిరంగ ప్రదేశాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టనున్నారు. లబ్ధిదారులతో సమావేశాలు, యువతతో చర్చలు, గ్రామసభలతో సంభాషణలు నిర్వహించనున్నారు. అదేవిధంగా గోసేవ, మొక్కలు నాటే కార్యక్రమాలు కూడా చేపడుతున్నారు. 'ఏక్ పేడ్ మా కే నామ్' కార్యక్రమం కింద వృక్షారోపణకు ప్రాధాన్యత ఇస్తున్నారు. ప్రధాని మోదీ జన్మదినం, ఆయన ప్రజాప్రతినిధిగా 25 ఏళ్ల ప్రస్థానాన్ని పురస్కరించుకుని ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. సెప్టెంబర్ 17న ప్రారంభమైన 'సేవా సంకల్ప్ అభియాన్'లో సేవ, ప్రజల భాగస్వామ్యం, దేశ నిర్మాణం వంటి అంశాలకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి.

## బీజేపీలో భారీ సంస్థాగత మార్పులు



బీజేపీ తమ సంస్థాగత నిర్మాణంలో భారీ మార్పులకు శ్రీకారం చుట్టింది. దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాలకు కొత్త సంస్థాగత ప్రధాన కార్యదర్శులు, సంయుక్త ప్రధాన కార్యదర్శులను నియమించింది. ఈ క్రమంలో తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణలకు కూడా కొత్త బాధ్యులను కేటాయించింది. ఈ నియామకాలు తక్షణమే అమల్లోకి వస్తాయని పార్టీ కేంద్ర కార్యాలయం గురువారం ఒక ప్రకటనలో వెల్లడించింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల ఉమ్మడి సంస్థాగత ప్రధాన కార్యదర్శిగా మధుకర్‌ను నియమించారు. ఆయన హైదరాబాద్ కేంద్రంగా పార్టీ కార్యకలాపాలను పర్యవేక్షిస్తారు. అదేవిధంగా, తెలంగాణ రాష్ట్ర సంయుక్త సంస్థాగత ప్రధాన కార్యదర్శిగా వరంగల్ కేంద్రంగా పనిచేసేందుకు దశరథ్‌కు బాధ్యతలు అప్పగించారు. ఈ మార్పుల ద్వారా తెలుగు రాష్ట్రాల్లో పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని మరింత బలోపేతం చేయడంపై అధిష్టానం దృష్టి సారించినట్లు స్పష్టమవుతోంది. జాతీయ స్థాయిలోనూ పలు కీలక నియామకాలు జరిగాయి. జాతీయ సంయుక్త ప్రధాన కార్యదర్శిగా శివప్రకాశ్‌ను నియమించగా, ఆయనకు ఆంధ్రప్రదేశ్‌తో పాటు మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, గోవా రాష్ట్రాల బాధ్యతలు అప్పగించారు. ఆయన ముంబై కేంద్రంగా పనిచేస్తారు. మరో జాతీయ సంయుక్త ప్రధాన కార్యదర్శిగా సౌదాన్ సింగ్‌ను నియమించి, బీహార్, ఝార్ఖండ్, ఒడిశా, పశ్చిమ బెంగాల్ బాధ్యతలను కేటాయించారు.

**ఇక ఇతర రాష్ట్రాల విషయానికొస్తే..**

మహారాష్ట్రకు అజయ్ జమ్వాల్, బీహార్‌కు భిఖూభాయ్ దల్సానియా, ఝార్ఖండ్‌కు పవన్ సాయి, గుజరాత్‌కు రత్నాకర్, ఉత్తరాఖండ్‌కు ఫణీంద్రనాథ్ శర్మ, పంజాబ్–చండీగఢ్‌కు మంత్రి శ్రీనివాసులు, ఉత్తరప్రదేశ్‌కు ధరమ్‌పాల్, పశ్చిమ బెంగాల్‌కు అమితాబ్ చక్రవర్తిని రాష్ట్ర సంస్థాగత ప్రధాన కార్యదర్శులుగా నియమించారు. అసోం, త్రిపుర రాష్ట్రాలకు రవీంద్ర రాజు, హిమాచల్ ప్రదేశ్‌కు సిద్ధార్థన్, ఢిల్లీ–హర్యానాకు పవన్ రాణా, ఛత్తీస్‌గఢ్‌కు కరమ్‌వీర్, మధ్యప్రదేశ్‌కు చంద్రశేఖర్, ఒడిశాకు మానస్ మహంతిని నియమిస్తూ బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నియామకాలకు సంబంధించిన సర్క్యులర్‌ను పార్టీ జాతీయ ప్రధాన కార్యాలయ ఇన్‌చార్జ్ తరుణ్ చుగ్ అన్ని రాష్ట్ర శాఖలకు పంపించారు.



## కాక్రోచ్ పార్టీ 48 గంటల అల్టిమేటం..

కేంద్ర ఎన్నికల సంఘంలో కమిషనర్ల మధ్య విభేదాల వ్యవహారం రాజకీయంగా తీవ్ర దుమారం రేపుతోంది. ఎస్ఐఆర్ సహా ఎన్నికల సంఘం తీసుకున్న పలు నిర్ణయాలపై ఇద్దరు ఎన్నికల కమిషనర్లు అభ్యంతరాలు వ్యక్తం చేశారంటూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ కథనం ప్రచురించింది. గత పది నెలల్లో కనీసం 14 సందర్భాల్లో సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి అభ్యంతరాలు నమోదు చేసినట్లు ఆ కథనం పేర్కొంది. దీంతో ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌పై విపక్షాల విమర్శలు మరింత పెరిగాయి.

ఇప్పటికే కాంగ్రెస్ సహా పలు విపక్ష పార్టీలు జ్ఞానేశ్ కుమార్ పదవి నుంచి తప్పుకోవాలని డిమాండ్ చేస్తున్నాయి. తాజాగా కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) కూడా రంగంలోకి దిగింది. జ్ఞానేశ్ కుమార్ 48 గంటల్లో రాజీనామా చేయాలని సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే అల్టిమేటం ఇచ్చారు. గడువులోగా రాజీనామా చేయకపోతే ఢిల్లీతో పాటు దేశవ్యాప్తంగా నిరసనలు చేపడతామని ప్రకటించారు. ఈ క్రమంలో, సీజేపీ సహ కన్వీనర్ సౌరవ్ దాస్ తమ డిమాండ్లను వెల్లడించారు. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామాతో పాటు ఆయనకు ఆదేశాలు ఇచ్చినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కోరారు. రానున్న అసెంబ్లీ ఎన్నికలను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఓటర్ల జాబితాలను 2025 నాటి స్థాయికి పునరుద్ధరించాలని కోరారు. ఎస్ఐఆర్‌కు సంబంధించిన ఫైళ్లను సుప్రీంకోర్టు నేతృత్వంలోని కమిటీ అధీనంలో ఉంచాలన్నారు. ఎన్నికల కమిషనర్ల నియామకానికి సంబంధించిన ప్రస్తుత చట్టాన్ని రద్దు చేయాలని కూడా డిమాండ్ చేశారు. గతంలో నీట్ పేపర్ లీక్ వ్యవహారం, అప్పటి కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు వ్యతిరేకంగా కూడా సీజేపీ ఇలాంటి ఆందోళనలు చేపట్టిన విషయం తెలిసిందే. చివరకు కేంద్ర ప్రభుత్వం దిగొచ్చి వారి డిమాండ్లను నెరవేర్చింది. తాజాగా ఎన్నికల సంఘంపై ఆందోళనకు పిలుపునివ్వడం రాజకీయ వర్గాల్లో చర్చకు దారితీసింది. ఇక పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ సైతం జ్ఞానేశ్ కుమార్‌పై తీవ్ర ఆరోపణలు చేశారు. ఆయనను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఎస్ఐఆర్‌కు ముందు ఉన్న ఓటర్ల జాబితా ఆధారంగా పశ్చిమ బెంగాల్‌లో తాజా అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించాలని కోరారు. ఈ అంశంపై దేశవ్యాప్తంగా విపక్షాలు కలిసి పోరాడాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ కూడా సీఈసీ రాజీనామా డిమాండ్‌ను ముందుకు తీసుకెళ్లింది. పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ఇతర నేతలు ఎన్నికల సంఘం పనితీరుపై ప్రశ్నలు లేవనెత్తారు. ఎన్నికల ప్రక్రియపై ఇప్పటికే తాము వ్యక్తం చేసిన అభ్యంతరాలకు తాజా ఇండియన్ ఎక్స్‌ప్రెస్ కథనం బలం చేకూర్చుతోందని కాంగ్రెస్ నేతలు పేర్కొన్నారు. సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ కూడా స్పందించారు. జ్ఞానేశ్ కుమార్ హయాంలో ఇకపై ఎన్నికలు నిర్వహించకూడదనిడిమాండ్ చేశారు. ఎన్నికల సంఘంలోనే నిర్ణయాలపై అభ్యంతరాలు నమోదైనట్లు వచ్చిన సమాచారం ఆందోళన కలిగించే అంశమని పేర్కొన్నారు. శివసేన (యూబీటీ) అధినేత ఉద్ధవ్ ఠాక్రే మరింత తీవ్రంగా స్పందించారు. జ్ఞానేశ్ కుమార్‌ను పదవి నుంచి తొలగించడంతో పాటు జైలుకు పంపాలని డిమాండ్ చేశారు. ఎన్నికల కమిషనర్లు నమోదు చేసిన అభ్యంతరాలపై సమగ్ర విచారణ జరగాలని కోరారు. మరోవైపు ఎన్నికల సంఘం మాత్రం ఈ ఆరోపణలను ఖండించింది. కమిషనర్ల మధ్య భిన్నాభిప్రాయాలు, రాతపూర్వక అభిప్రాయాలు నమోదు కావడం అంతర్గత చర్చల్లో సాధారణమేనని స్పష్టం చేసింది. ఎస్ఐఆర్‌తో పాటు గత ఏడాది తీసుకున్న నిర్ణయాలన్నీ ఏకగ్రీవంగానే తీసుకున్నామని ఎన్నికల సంఘం తెలిపింది. ఇదే సమయంలో బీజేప విపక్షాల విమర్శలను తప్పుబట్టింది. ఎన్నికల కమిషనర్ల మధ్య చర్చలు, భిన్నాభిప్రాయాలు వ్యక్తం కావడం ప్రజాస్వామ్య వ్యవస్థలో సహజమేనని బీజేపీ నేతలు పేర్కొన్నారు. ఎస్ఐఆర్ విషయంలో తుది నిర్ణయాలు ఏకాభిప్రాయంతోనే తీసుకున్నామని చెప్పారు. దీంతో సీఈసీపై విపక్షాల విమర్శలు ఒకవైపు, ఎన్నికల సంఘం వివరణ మరోవైపు కొనసాగుతున్నాయి. ఇప్పుడు సీజేపీ ఇచ్చిన 48 గంటల గడువు ఈ వ్యవహారానికి కొత్త మలుపు తీసుకొచ్చింది. గడువు పూర్తయ్యాక

# ఉత్తరాంధ్రలో భారీ వర్షాలు

-మొదటిపేజీ తరువాయి

వరద చుట్టుముట్టింది. కొండచరియలు విరిగిపడి బీభత్సం సృష్టించాయి. అనేక చోట్ల వందల ఎకరాల్లో పంట నీటమునిగింది.



### 2–3 రోజులుగా ఎడతెరిపిలేని వర్షాలు

తీవ్ర వాయుగుండం ప్రభావంతో విశాఖలో 2–3 రోజులుగా ఎడతెరిపిలేని వర్షాలు కురిశాయి. వానలతో విశాఖలోని కొండవాలు ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మధురవాడ ప్రాంతంలోని కార్పెంటర్ కాలనీలో ప్రహరీ కూలిపోయింది. పీఎం పాలెంలోని అపార్ట్‌మెంట్ రక్షణగోడ కూలింది. ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు పరిస్థితిని పర్యవేక్షించారు. గాజువాక నియోజకవర్గంలోని పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. నీటమునిగిన హరిజన జగ్గయ్యపాలెం గ్రామాన్ని ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు సందర్శించారు. విశాఖ హనుమంతవాక కొండవాలు ప్రాంతంలో రక్షణగోడ కూలి నివాస గృహంపై పడింది. 3 కుటుంబాలు నివసిస్తున్న ఇల్లు పాక్షికంగా కూలిపోయింది. భారీ వర్షాలకు ఆరిలోవ రైతుబజార్ నీటమునిగింది.

### నిండుకుండలా గంభీరం రిజర్వాయర్

విశాఖ దాహార్తి తీర్చే గంభీరం రిజర్వాయర్ భారీ వర్షాలకు నిండుకుండలా మారింది. 300 క్యూసెక్కుల నీటిని కిందికి వదులుతున్నారు. అనకాపల్లి జిల్లా ఎస్?. రాయవరం మండలంలో వరాహ నది జలకళ సంతరించుకుంది. దార్లపూడి సమీపంలో వరాహ నదిపై నిర్మించిన పోలవరం అక్విడక్టు కింద నుంచి నీరు వేగంగా దూసుకెళ్తోంది. పెనుగొల్లు వద్ద గ్రోయిన్ల మీదుగా పరుగులు తీస్తున్న నీరు జలపాతాన్ని తలపిస్తోంది. నిన్నటి దాకా చుక్క నీరు లేని నది నిండుగా పరుగులు తీస్తుండటంతో రైతుల్లో హర్షం వ్యక్తమవుతోంది.

### స్తంభించిన జనజీవనం

అల్లూరి సీతారామరాజు జిల్లాలో భారీ వర్షానికి జనజీవనం స్తంభించింది. కొయ్యూరు మండలంలో జాతీయరహదారిపై కొండచరియలు విరిగిపడ్డాయి. అటుగా వెళ్లే వాహనాలు నిలిచిపోవడంతో పెను నష్టం తప్పింది. పాడేరు ఘాట్‌లో కొండచరియలు విరిగిపడగా హుటాహుటిన తొలగించారు. పాడేరు– జి.మాడుగుల మధ్య జాతీయ రహదారి బ్రిడ్జి నిర్మాణానికి ఏర్పాటు చేసిన డైవర్షన్ రోడ్డు కొట్టుకుపోయింది. జీకే వీధి మండలం పీకే గూడెంలో ఇళ్లలోకి వాన నీరు చేరి ప్రజలు ఇబ్బంది పడ్డారు.

చాపరాతిపాలెం–పెదవలస మధ్య జాతీయరహదారిపై చెట్టు విరిగి పడింది. బత్తనూరులో వాగు దాటుతూ ఇద్దరు యువకులు కొట్టుకుపోగా చెట్టు సాయంతో ఒడ్డుకు చేరుకున్నారు. పాడేరు వంతాడపల్లి చెక్‌పోస్టు సమీపంలో కల్వర్టు రిటైనింగ్ వాల్ కూలిపోయింది. చింతపల్లి మండలం దిగజనబ గ్రామంలో వరి పంటను వరద ముంచేసింది. పాడేరు మండలంలో రాయగడ కొత్త వంతెన అప్రోచ్ సైడ్ రోడ్డు 10 అడుగుల మేర కుంగింది.

### వాగుల ఉద్ధృతి

పోలవరం జిల్లా రంపచోడవరం మన్యంలో వర్షాలకు కొండవాగులు పొంగి ప్రవహిస్తున్నాయి. వాగుల ఉద్ధృతితో రాకపోకలు స్తంభించాయి. వర్షాలు, గాలుల ధాటికి రహదారులపై విద్యుత్ స్తంభాలు, చెట్లు విరిగిపడ్డాయి. భూపతిపాలెం జలాశయం గేట్లు ఎత్తి సీతపల్లివాగులోకి నీరు వదలగా వాగు ఉద్ధృతంగా ప్రవహిస్తోంది.

### నాగావళి ఉగ్రరూపం

తీవ్ర వాయుగుండం తీరం దాటడంతో ఉమ్మడి విజయనగరం జిల్లాలో భారీ వర్షాలు కురిశాయి. సంతకవిటి మండలం రంగరాయపురం ఆనకట్ట వద్ద నాగావళి ఉగ్రరూపం దాల్చింది. నదీ పరివాహక ప్రాంతాల ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు. భారీ వర్షాలతో బొబ్బిలిలో పలు ప్రాంతాలు నీటమునిగాయి. బొబ్బిలి నుంచి మల్లపేటకు వెళ్లే రహదారి జలమయమైంది. రైల్వే అండర్ బ్రిడ్జిలోకి వరద చేరి రాకపోకలు నిలిచాయి. టీబీఆర్? థియేటర్ వద్ద వరద ధాటికి రాకపోకలు నిలిపేశారు. వేగావతి నదికి వరద రావడంతో బొబ్బిలిలో తాగునీటి సరఫరా ఆపేశారు. గోపినాయుడు చెరువు పొంగి రాజాం పరిధి సారథి గ్రామాన్ని ముంచెత్తింది. సంతకవిటి, రేగిడి, రాజాం మండలాల్లో వరి పొలాలు నీటమునిగాయి.

### నాగావళి నదిలో పెరిగిన నీటి ప్రవాహం

పార్వతీపురం మన్యం జిల్లాపై భారీ వర్షాలు పెను ప్రభావం చూపాయి. పార్వతీపురం వద్ద వరహాలు గెడ్డ ప్రవాహం పెరగడంతో కాలనీలు నీట మునిగాయి. బైపాస్ కాలనీలోని గణేష్‌నగర్‌లో ఇళ్లలోకి నీరు చేరి ప్రజలు ఇబ్బంది పడ్డారు. రహదారులు పూర్తిగా మునిగిపోయాయి. కూటమి నేతలు లోతట్టు ప్రాంతాల్లో పర్యటించి బాధితులతో మాట్లాడారు. ఎస్సీ హాస్టల్ నీటమునిగింది. రెవెన్యూ అధికారులు విద్యార్థులను సురక్షిత ప్రాంతానికి తరలించారు. పాలకొండ ప్రధాన రహదారిపై భారీ వృక్షం కూలింది. నాగావళి నదిలో నీటి ప్రవాహం పెరిగింది. పాలకొండ మండలంలో వరి పొలాలు నీటమునిగాయి. బలిజపేట మండలం పెదపిండి గ్రామంలో మురుగునీరు ఇళ్లలోకి చేరి స్థానికులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. వీరఘట్టం మండలంలో ఈదురుగాలులకు స్తంభాలు నేలకొరిగి విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది.

### నేలకొరిగిన భారీ వృక్షాలు

శ్రీకాకుళం జిల్లా ఆమదాలవలస, పొందూరు, బూర్జ, సరుబుజ్జిలి మండలాల్లో వాగులు పొంగాయి. పలు చోట్ల భారీ వృక్షాలు నేలకొరిగాయి. ఈసర్లపేట వద్ద భారీ వృక్షం నేలకొరిగింది. సుమారు 350 ఎకరాల్లో పంటపొలాలు ముంపునకు గురయ్యాయి. పాతపట్నం నియోజకవర్గంలో పలుచోట్ల రహదారులపై పెద్దఎత్తున వాన నీరు నిలిచి వాహనదారులు ఇబ్బంది పడ్డారు. కొత్తూరు మండలం వాసప వద్ద రహదారిపై భారీ వృక్షం కూలింది. టెక్కలిలో వంశధార ఎడమ ప్రధాన కాలువ పొంగి గట్టుపై నుంచి పొలాల మీదుగా ప్రవహిస్తోంది. టెక్కలి–మెళియాపుట్టి మార్గంలోని ముంపు ప్రాంతాల్లో మంత్రి అచ్చెన్నాయుడు పర్యటించారు. కాలువ గట్లకు గండ్లు పడకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. టెక్కలి తహసిల్దార్ కార్యాలయ ఆవరణం వాననీటితో చెరువులా మారింది. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలోకి నీరు చేరి ఇబ్బందులు ఎదురయ్యాయి.

### వంద ఎకరాల్లో నేలకొరిగిన అరటి చెట్లు

బూర్జ మండలం లక్కుపురం జల దిగ్బంధమైంది. ఇచ్ఛాపురం నియోజకవర్గంలో బహుదా నదితో పాటు గెడ్డలు, వాగులు పొంగిపొర్లుతున్నాయి. ఈనెసుపేటలో వరదతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. పరిసరాల్లోని పంటలు నీటమునిగాయి. ఎమ్మెల్యే బెందాళం అశోక్ ఆయా ప్రాంతాలకు వెళ్లి.. ప్రజలకు భరోసా ఇచ్చారు. ఈదురుగాలులతో నరసన్నపేట, పోలాకి మండలాల్లోని పలు గ్రామాల్లో వంద ఎకరాల్లో అరటి చెట్లు నేలకొరిగాయి. నరసన్నపేట సబ్‌డివిజన్ పరిధిలో 50 విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. జాతీయ రహదారిపై నీరు నిలిచి రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. లావేరు మండలంలో పెద్ద గెడ్డ ఉద్ధృతికి 50 గ్రామాలకు రాకపోకలు నిలిచాయి. గెడ్డలో ఎవరూ దిగకుండా రక్షణ కవచాలు ఏర్పాటు చేశారు.

# హైదరాబాద్ నుంచి నందిగామ వరకే

-మొదటిపేజీ తరువాయి

త్వరలోనే కమిటీ ముందుకు ఈ ప్రాజెక్టు ఫైల్ వెళ్లనుందని ఎన్‌హెచ్‌ఏఐ వర్గాలు వెల్లడించాయి. అనుమతులు వచ్చేంత లోపు, టెండర్ల ప్రక్రియను ఆరంభించినట్లు తెలిపాయి.



### హైదరాబాద్ నుంచి నందిగామ వరకే

హైదరాబాద్ శివారు ప్రాంతమైన మల్కాపూర్ నుంచి నందిగామ వరకు 181.300 కిలోమీటర్లు ఆరు వరుసలుగా విస్తరణ, ఇరువైపులా సర్వీస్ రోడ్ల నిర్మాణాన్ని ఒక ప్యాకేజీగా చేపట్టారు. వీటి సివిల్ పనుల కోసం రూ.6,792.52 కోట్ల అంచనాతో టెండర్లు ఆహ్వానించారు. నిర్మించు(బిల్ట్), నిర్వహించు(ఆపరేట్), బదలాయించు(ట్రాన్స్?ఫర్)(బీవోటీ) విధానంలో ఈ పనులను చేపట్టనున్నారు. నవంబరు 23వ తేదీ వరకు బిడ్లు దాఖలు చేసుకునేందుకు అవకాశం కల్పించారు. నవంబరు 25న బిడ్లను తెరవనున్నారు. ఈ ప్యాకేజీలో మల్కాపూర్ నుంచి చౌటుప్పల్, చిట్యాల, నార్కట్‌పల్లి, సూర్యాపేట, నకిరేకల్, నవాబుపేట, కోదాడ, నందిగామ వరకు రహదారి విస్తరణ పనులు జరుగనున్నాయి. ఇందులో 60 వాహనాల అండర్‌పాస్‌లు (వీయూపీలు), జంతువులు రోడ్డు దాటడానికి వీలుగా మరో 10 అండర్‌పాస్‌ల నిర్మించనున్నారు.

నందిగామ ప్రాంతం నుంచి విజయవాడ గొల్లపూడి వద్ద విజయవాడ బైపాస్ వరకు రహదారి విస్తరణకు సంబంధించి ప్రస్తుతం టెండర్లను ఆహ్వానించలేదు. ఈ ప్యాకేజీలో హైవే నిర్వహణ బాధ్యతలను చూస్తున్న గుత్తేదారు సంస్థకు 2031 వరకు గడువు ఉంది. ఆ సంస్థతో ఎన్?హెచ్?ఏఐ చర్చలు జరిపిన అనంతరం, దీనిపై నిర్ణయం తీసుకొని మున్ముందు టెండర్లను ఆహ్వానించనున్నట్లుగా సమాచారం.

హ్యామ్ కింద విజయవాడ–మచిలీపట్నం మధ్య విస్తరణ

మరో ప్యాకేజీలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విజయవాడ నగర పరిధిలో కానూరు వద్ద సిద్ధార్థ కళాశాల నుంచి మచిలీపట్నం వరకు హైవేను విస్తరించనున్నారని సమాచారం. కానూరు సిద్ధార్థ కళాశాల నుంచి కంకిపాడు దాటిన తర్వాత దావులూరు టోల్‌ప్లాజా సమీపంలో అమరావతి ఓఆర్ఆర్ మలుపుతిరిగే చోటువరకు 14 కిలోమీటర్ల మేర ప్రస్తుతమున్న నాలుగు వరుసల హైవేకి ఇరువైపులా సర్వీస్ రోడ్లను నిర్మించనున్నారు. ఔటర్ రింగు రోడ్డు(ఓఆర్?ఆర్) క్రాస్ అయ్యే ప్రాంతం నుంచి మచిలీపట్నం వరకు 45.695 కిలోమీటర్ల మేర ఆరు వరుసలగా విస్తరిస్తారు. దీనిని హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ (హ్యామ్) కింద నిర్మిస్తున్నారు.

### భూసేకరణకు నోటిఫికేషన్

హైదరాబాద్–నందిగామ మధ్య విస్తరణకు అవసరమైన భూసేకరణకు ఎన్‌హెచ్‌ఏఐ నోటిఫికేషన్?ను జారీచేసింది. చిట్యాల, నార్కట్‌పల్లి, కట్టంగూర్, నకిరేకల్, కేతేపల్లి మండలాల పరిధిలో కేవలం 6.32 హెక్టార్ల భూ సేకరణ చేయాల్సి ఉంది.

## కొత్త మిత్రుల కోసం జగన్ వ్యూహాలు

**విజయవాడ :** 2024 ఎన్నికల ఓటమి తర్వాత ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అత్యంత క్లిష్టమైన పరిస్థితిని ఎదుర్కొంటోంది. పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి గతంలో లాగా ఒంటరి పోరాటం చేయడానికి ఇప్పుడు వెనుకడుగు వేస్తున్నారు. కూటమి భుత్వం అత్యంత బలంగా ఉండటం, క్షేత్రస్థాయిలో వైసీపీ కేడర్ చెల్లాచెదురు కావడం, వరుస కేసులు, అరెస్టులతో .. జగన్మోహన్ రెడ్డి ఇప్పుడు ప్రత్యక్షంగా , పరోక్షంగా అదనపు బలాల కోసం ఆరాటపడుతున్నారు. తాము ఎవరితోనైనా కలిసి పోరాడేందుకు సిద్ధంగా ఉన్నామని వైసీపీ ముఖ్య నేత సజ్జల రామకృష్ణారెడ్డి పదే పదే సంకేతాలు పంపుతున్నా.. అటువైపు నుండి సానుకూల స్పందన కరువైంది.జగన్మోహన్ రెడ్డి రాజకీయ వ్యూహాలు ఎప్పుడూ భిన్నంగా ఉంటాయి. ప్రస్తుతం ఆయన పరోక్ష రాజకీయంపైనే ఎక్కువ నమ్మకం పెట్టుకున్నట్లు కనిపిస్తోంది. సోషల్ మీడియాలో వ్యవస్థలను, కూటమి నేతలను టార్గెట్ చేయడానికి జోసఫ్ రావణ్ వంటి వారిని భారీ బడ్జెట్‌తో రెడీ చేసుకుని, షాడో పాలిటిక్స్ నడుపుతున్నారు. కానీ, ప్రత్యక్షంగా తన ఓటు బ్యాంకుకు అదనపు ఓటు బ్యాంకును జోడించగల బలమైన పార్టీలను మాత్రం ఆయన దరిచేర్చుకోలేకపోతున్నారు. మరోవైపు జడ శ్రవణ్ కుమార్ వంటి నేతలు, దళిత ఓటు బ్యాంకును టార్గెట్ చేస్తూ జగన్ రాజకీయాలలోని లోపాలను ఎండగడుతున్నారు. ఇది వైసీపీకి కోలుకోలేని దెబ్బగా పరిణమించే అవకాశం ఉంది.ప్రస్తుత రాజకీయ సమీకరణాలలో జగన్మోహన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీతో కలిసే అవకాశం ఏమాత్రం లేదు. రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ ఉనికి నామమాత్రంగానే ఉన్నా, జాతీయ స్థాయిలో ఆ పార్టీతో వైసీపీ బంధం కుదరదు. పైగా, రాష్ట్రంలో పిసిసి అధ్యక్షురాలిగా ఉన్న తన సోదరి వైఎస్ షర్మిల తో ఉన్న తీవ్రమైన ఆస్తుల వివాదం, రాజకీయ వైరం కారణంగా జగన్ కాంగ్రెస్‌తో వెళ్లాలనుకున్నా వెళ్లలేరు. ఇక మిగిలిన ప్రధాన పార్టీలన్నీ కూటమిలో ఉన్నాయి. ఈ నేపథ్యంలో, కనీసం కమ్యూనిస్టు పార్టీలైనా వైసీపీతో కలిసి వస్తాయని జగన్ ఆశిస్తున్నారు. ఇందుకోసం లెఫ్ట్ పార్టీల నేతలతో వైసీపీ రాయబారాలు నడుపుతున్నట్లు వార్తలు వస్తున్నాయి.కనీసం లెఫ్ట్ పార్టీలైనా వైసీపీతో కలిసి నడుస్తాయా? అనేది ఇప్పుడు పెద్ద ప్రశ్న. కమ్యూనిస్టు పార్టీలు సిద్ధాంతపరంగా బీజేపీని తీవ్రంగా వ్యతిరేకిస్తాయి. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి పార్లమెంట్‌లో పదేళ్లపాటు పరోక్షంగా పూర్తి మద్దతు ఇచ్చిన వైసీపీతో కమ్యూనిస్టులు కలవడం అంత ఈజీ కాదు.

## వర్షపు నీరు వృథా కానీయొద్దు

-మొదటిపేజీ తరువాయి

వాయుగుండం కారణంగా రాష్ట్రంలో గడచిన మూడు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా భూగర్భజలాలు కొంత మేర పెరిగాయని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ప్రకాశం బ్యారేజి సహా మున్నేరు సహా ఇతర క్యాచ్ మెంట్ ఏరియా నుంచి 11 వేల క్యూసెక్కుల నీరు వస్తోందని అన్నారు. ప్రాజెక్టుల దిగువన ఉన్న అన్ని నీటి వనరుల్లో వర్షపు నీటిని నిల్వ చేయాలని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. అవసరమైన చోట మోటార్లను వాడి నీటిని లిఫ్ట్ చేయాలని స్పష్టం చేశారు. గోదావరి నుంచి వస్తున్న ప్రవాహాల ద్వారా 24 టీఎంసీల నీటిని ఏలేరు రిజర్వాయర్ నింపాలని స్పష్టం చేశారు. పోలవరం ఎడమ కాలువ ద్వారా అనకాపల్లి వరకూ నీటి వనరుల్లోకి నీటిని పంపాలన్నారు. రాష్ట్రంలోని 16 జిల్లాల్లో వర్షాలు అధికంగా నమోదు అయ్యాయని అధికారులు వివరించారు. ముఖ్యంగా విశాఖపట్నం, అనకాపల్లి, విజయనగరం, శ్రీకాకుళం, మన్యం, కాకినాడ, ఉభయగోదావరి, ఏలూరు, కష్ణా, ఎన్టీఆర్ సహా వివిధ జిల్లాల్లో తీవ్ర వర్ష ప్రభావం కనిపించిందని తెలిపారు. ప్రస్తుతం కొనసాగుతున్న వర్షాలు, గాలుల తీవ్రత, నదులు––వాగుల్లో పెరుగుతున్న ప్రవాహాలు, రిజర్వాయర్లలోకి చేరుతున్న వరద నీరు, రాబోయే రోజుల్లో అంచనా వేసిన వర్షపాతంపై ముఖ్యమంత్రి సమీక్షించారు. తాజా పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టేలా అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వర్షాల ప్రభావంతో గోదావరి బేసిన్‌లోని శబరి, ఇంద్రావతి, ఏలేరు, తాండవ, ఎర్రకాల్వ, పంపా, మేఘాద్రిగడ్డ తదితర రిజర్వాయర్లకు భారీగా వరద నీరు చేరుతుందని ప్రభుత్వం అంచనా వేస్తోంది. ఏలేరు రిజర్వాయర్‌కు 21,200––26,500 క్యూసెక్కుల మేర, తాండవకు 6,000––7,500 క్యూసెక్కులు, మేఘాద్రిగడ్డకు 2,400––3,000 క్యూసెక్కులు, పంపాకు 3,100––3,875 క్యూసెక్కులు వరకు ఇన్‌ఫ్లో వస్తుందని అంచనా వేస్తున్నారు. ఉత్తర కోస్తా రిజర్వాయర్లకు కూడా రాబోయే రోజుల్లో ఇన్‌ఫ్లో గణనీయంగా పెరుగుతుందని వెల్లడించారు. నాగావళి––వంశధార బేసిన్లలో వర్షాల ప్రభావంతో ప్రవాహాలు పెరగనున్నాయని వివరిచారు. గొట్టా బ్యారేజీకి సెప్టెంబర్ 25 ఉదయం నాటికి వార్నింగ్ లెవల్––1 చేరుకునే అవకాశం ఉందని అంచనా వేశారు. భద్రాచలం వద్ద సెప్టెంబర్ 26 మధ్యాహ్నానికి వార్నింగ్ లెవల్––1, అదే రోజు రాత్రికి వార్నింగ్ లెవల్––2 దాటే అవకాశం ఉందని తెలిపారు. ధవళేశ్వరం బ్యారేజీ వద్ద సెప్టెంబర్ 27 ఉదయం వార్నింగ్ లెవల్––1, సాయంత్రం వార్నింగ్ లెవల్––2 దాటే అవకాశం ఉందని అంచనా వేశారు. శబరి నదిపై కుంటా వద్ద సెప్టెంబర్ 26 ఉదయానికి వార్నింగ్ స్థాయికి చేరుకునే అవకాశం ఉందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు.

## నవంబర్‌లో విశాఖ సదస్సు..

-మొదటిపేజీ తరువాయి

ఐదు కీలక ప్రాంతాల్లో రీజినల్ కాన్ఫరెన్సులు నిర్వహించి, స్థానిక ప్రత్యేకతలకు అనుగుణంగా పెట్టుబడులను ఆకర్షించాలని దిశానిర్దేశం చేశారు. ఈసారి సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు (ఎంఎస్ఎంఈ) అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ముఖ్యమంత్రి సూచించారు. ఇందులో భాగంగా, భాగస్వామ్య సదస్సుకు ముందే రాష్ట్రంలోని 30 నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కులకు శంకుస్థాపనలు పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి రీజినల్ కాన్ఫరెన్స్‌లో 'ఎంఎస్ఎంఈ షోకేస్' ఏర్పాటు చేసి వారి ఉత్పత్తులను ప్రదర్శించాలని, స్టార్టప్‌లకు పెట్టుబడులు సమకూర్చేందుకు 'షార్క్ ట్యాంక్' తరహా కార్యక్రమాన్ని ప్రవేశపెట్టాలని వినూత్న సూచన చేశారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌లను ఈ ప్రాంతీయ సదస్సులకు అనుసంధానించాలని చెప్పారు. విద్యార్థి దశ నుంచే పారిశ్రామిక స్ఫూర్తిని నింపేందుకు 7వ తరగతి నుంచే పాఠ్యాంశాల్లో ఎంట్రప్రెన్యూర్‌షిప్‌ను చేర్చాలని, 'ఇన్వెస్ట్ కడప' తరహా కార్యక్రమాలను అన్ని జిల్లాల్లో నిర్వహించాలని ఆదేశించారు.

### పాత ఒప్పందాల వేగవంతంపై దృష్టి

సమీక్ష సందర్భంగా, గతంలో కుదిరిన ఒప్పందాలను (ఎంవోయూ) వేగంగా కార్యరూపంలోకి తీసుకురావడంపై సీఎం ప్రధానంగా దృష్టి సారించారు. 2024 జూన్ నుంచి ఇప్పటివరకు రాష్ట్రానికి రూ.22.57 లక్షల కోట్ల విలువైన 714 ప్రాజెక్టులకు ఎంవోయూలు కుదిరాయని అధికారులు వివరించారు. వీటిలో రూ.16.6 లక్షల కోట్ల విలువైన 473 ప్రాజెక్టులు కన్వర్ట్ అయ్యాయని, 247 ప్రాజెక్టుల పనులు ఇప్పటికే ప్రారంభమయ్యాయని (గ్రౌండింగ్) తెలిపారు. అక్టోబర్ చివరి నాటికి పెండింగ్‌లో ఉన్న ప్రతిపాదనల్లో 80 శాతం కన్వర్ట్ చేయాలని, కన్వర్ట్ అయిన వాటిలో 75 శాతం ప్రాజెక్టుల పనులు ప్రారంభించేలా పనిచేయాలని లక్ష్యంగా నిర్దేశించారు.

### రీజినల్ కాన్ఫరెన్స్‌ల షెడ్యూల్ ఖరారు

రాష్ట్రంలోని ఐదు నగరాల్లో అక్టోబర్ 7 నుంచి 26 వరకు రీజినల్ కాన్ఫరెన్సులు జరగనున్నాయి.

అక్టోబర్ 7 (విశాఖపట్నం): ఏఐ, డేటా సెంటర్లు, ఐటీ, ఫార్మా, మెడ్‌టెక్.

అక్టోబర్ 12 (కాకినాడ): మారిటైమ్, షిప్ బిల్డింగ్, గ్రీన్ హైడ్రోజన్, ఆక్వా ఎగుమతులు.

అక్టోబర్ 16 (గుంటూరు): గవర్నెన్స్, రాజధాని నిర్మాణం, క్వాంటం వ్యాలీ, అర్బన్ ఇన్‌ఫ్రా.

అక్టోబర్ 23 (అనంతపురం): ఏరోస్పేస్, డిఫెన్స్, ఆటోమోటివ్, పునరుత్పాదక ఇంధనం.

అక్టోబర్ 26 (తిరుపతి): టూరిజం, ఎలక్ట్రానిక్స్, సెమీ కండక్టర్, స్పేస్ టెక్నాలజీ.

ఈ ప్రాంతీయ సదస్సుల్లోనే చాలా వరకు ఎంవోయూలు పూర్తవుతాయని, ప్రధాన సదస్సులో మాత్రం కీలక ప్రాజెక్టులు, ఉన్నత స్థాయి చర్చలకు ప్రాధాన్యత ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది.

### ప్రపంచవ్యాప్తంగా ప్రచారం.. భారీగా రోడ్‌షోలు

'ట్రేడ్, టెక్నాలజీ, ట్రస్ట్, థాట్ లీడర్‌షిప్' అనే థీమ్‌తో జరగనున్న ఈ సదస్సుకు అంతర్జాతీయంగా ప్రచారం కల్పించేందుకు ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేస్తోంది. దేశీయంగా చెన్నై, బెంగళూరులో రోడ్‌షోలు పూర్తి కాగా, త్వరలో అహ్మదాబాద్, హైదరాబాద్, ముంబైలో నిర్వహించనున్నారు. సింగపూర్, దక్షిణ కొరియా, తైవాన్‌లలో అంతర్జాతీయ రోడ్‌షోలు పూర్తయ్యాయి. స్వీడన్, జపాన్, చైనాలోనూ త్వరలో జరగనున్నాయి. ఈ సదస్సుకు 11 మంది అంతర్జాతీయ మంత్రులు, 21 దేశాల ప్రతినిధులు ఇప్పటికే తమ షెడ్యూల్ ఖరారు చేసుకున్నారు. అక్టోబర్ 8న న్యూఢిల్లీలోని భారత్ మండపంలో కర్టెన్ రైజర్ కార్యక్రమం నిర్వహించనున్నారు. మరోవైపు, కాపులుప్పాడలో నిర్మించే కన్వెన్షన్ సెంటర్‌ను బహుళ ప్రయోజనాలకు అనువుగా తీర్చిదిద్దాలని, రాజమండ్రిలోని సెంటర్‌ను గోదావరి పుష్కరాల నాటికి పూర్తిచేయాలని సీఎం ఆదేశించారు.

## గుజరాత్‌తో ఏపీ భాగస్వామ్యం

-మొదటిపేజీ తరువాయి

ఏకతాటిపై నిలవాల్సిన అవసరం ఉందని అన్నారు. తూర్పు తీరానికి గేట్‌వేగా ఉన్న ఏపీ, పశ్చిమ తీరంలో కీలకంగా ఉన్న గుజరాత్ సమన్వయంతో పనిచేస్తే సముద్ర, పోర్టుల ఆధారిత పరిశ్రమలు గణనీయమైన వృద్ధిని సాధిస్తాయని వివరించారు. గుజరాత్ మోడల్ స్ఫూర్తితోనే ఏపీలో రామాయపట్నం, మచిలీపట్నం, మూలపేట వంటి నాన్–మేజర్ పోర్టులను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. పోర్టుల ఆధారిత పారిశ్రామికీకరణ, ప్రైవేట్ పోర్టుల నిర్వహణలో ఉత్తమ పద్ధతులను పంచుకునేందుకు 'కోస్ట్ టు కోస్ట్' లాజిస్టిక్స్, వాణిజ్య కారిడార్ ఎంతో ఉపకరిస్తుందని ప్రతిపాదించారు. గుజరాత్‌లోని గిఫ్ట్ సిటీ ఫ్రేమ్‌వర్క్‌ను మంత్రి లోకేశ్ ప్రత్యేకంగా ప్రశంసించారు. దీనిని ఆదర్శంగా తీసుకుని, ఏపీలోని విశాఖపట్నం, అమరావతి ప్రాంతాల్లో ఆధునిక బిజినెస్ డిస్ట్రిక్ట్‌లను అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. గిఫ్ట్ సిటీలో అమలు చేస్తున్న సింగిల్–విండో క్లియరెన్స్, డెవలపర్లకు ఇచ్చే ప్రోత్సాహకాలపై తమకు అవగాహన కల్పించి, సాంకేతిక సహకారం అందించాలని కోరారు. ఏపీలో సెమీకండక్టర్, గ్రీన్ హైడ్రోజన్ (కాకినాడ హబ్), ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీల (కొప్పర్తి, ఓర్వకల్లు) ఏర్పాటు ద్వారా పారిశ్రామిక సప్లయ్ చైన్‌ను పటిష్ఠం చేస్తున్నామని సీఎంకు వివరించారు. అదేవిధంగా, అక్టోబర్ 11 నుంచి 20 వరకు విజయవాడ పున్నమి ఘాట్‌లో జరగనున్న 'విజయవాడ ఉత్సవ్'కు హాజరుకావాల్సిందిగా ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్‌ను లోకేశ్ సాదరంగా ఆహ్వానించారు. 2027లో జరగనున్న గోదావరి పుష్కరాలకు కూడా రావాలని కోరారు. గుజరాత్‌లో తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఆధ్వర్యంలో శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయాన్ని నిర్మించాలనే సంకల్పం ఉందని, ఇందుకు అవసరమైన భూమిని కేటాయించి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో మంత్రి లోకేశ్ వెంట రాజ్యసభ సభ్యుడు సానా సతీశ్ కూడా ఉన్నారు.

# తుపాన్ బాధితులకు అండగా నారా లోకేష్ యువజన ఫౌండేషన్

**బాధితులకు నిత్యావసర వస్తువులు, బియ్యం పంపిణీ**

**కాకినాడ సెప్టెంబర్ 24 ( మీ వార్త విలేకరి) :** జిల్లాలో తుఫాన్ ప్రభావంతో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ముంపుబాధితులకు నారా లోకేష్ యువజన ఫౌండేషన్ సహాయ సహకారాలు అందిస్తోంది. అందులో భాగంగా గురువారం ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షులు మండపాక సుబ్బు, జిల్లా అధ్యక్షులు బత్తుల సూర్య ప్రసాద్, ప్రత్తిపాడు ఫౌండేషన్ అధ్యక్షులు అడపా జగదీష్, ఆధ్వర్యంలో ఫౌండేషన్ రాష్ట్ర కార్యదర్శి గూడెం అప్పారావు తల్లి గూడెం వరలక్ష్మి 11వ వర్ధంతి సందర్భంగా పలు ముంపు ప్రాంతాల్లో పర్యటించి బాధితులకు,వలస కార్మికులకు 5కేజీల రైస్ బేగ్స్, ఆహార పదార్థాలను పంపిణీ చేశారు.అలాగే మున్సిపల్ కార్మికులకు ఐదు కేజీల రైస్ బస్తాలు, గొడుగులు పంపిణీ చేశారు . ఈ సందర్భంగా ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షులు మండపాక సుబ్బు మాట్లాడుతూ గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు రాష్ట్ర ప్రజలు చాలా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎప్పటికప్పుడు పరిస్థితి సమీక్షించి తగు ఆదేశాలు జారీచేశారన్నారు.మంత్రి లోకేష్ పిలుపు మేరకు నారా లోకేష్ యువజన ఫౌండేషన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు చేస్తున్నామని తెలిపారు. విశాఖ జిల్లా ఫౌండేషన్ రాష్ట్ర కార్యదర్శి గుడీఎం అప్పారావు సహకారంతో అన్నా ఎన్టీఆర్ క్యారేజీ ద్వారా పేదలకు భోజనం పంపిణీ చేశామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పేర్ల సత్తిబాబు కాలాడి వెంకటేష్ కర్రి వీరబాబు ఫౌండేషన్ సభ్యులు టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు



# మార్కాపురం జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన "పంకజ్ కుమార్ మీనా"

**మార్కాపురం : సెప్టెంబర్ 25 (మీ వార్త జిల్లా ప్రతినిధి)** మార్కాపురం జిల్లా నూతన పోలీసు సూపరింటెండెంట్‌గా 2020 బ్యాచ్‌కు చెందిన ఐపీఎస్ అధికారి "పంకజ్ కుమార్ మీనా" గురువారం మార్కాపురం జిల్లా పోలీసు కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. మార్కాపురం జిల్లా ఏర్పాటైన అనంతరం పూర్తిస్థాయి తొలి ఎస్పీగా ఆయన బాధ్యతలు చేపట్టడం ప్రాధాన్యత సంతరించుకుంది. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల చేపట్టిన ఐపీఎస్ అధికారుల బదిలీల్లో భాగంగా పంకజ్ కుమార్ మీనాను పోలవరం ఓఎస్డీ బాధ్యతల నుంచి మార్కాపురం జిల్లా ఎస్పీగా నియమించింది. ఆయనతో పాటు మార్కాపురం, పల్నాడు, పోలవరం జిల్లాలకు కొత్త ఎస్పీలను ప్రభుత్వం నియమించింది.

**చింతూరు ఏజెన్సీలో విశేష అనుభవం**

పంకజ్ కుమార్ మీనా ఆంధ్రప్రదేశ్ క్యాడర్‌కు చెందిన 2020 బ్యాచ్ ఐపీఎస్ అధికారి. గతంలో చింతూరు ఏఎస్పీగా, అనంతరం ఆపరేషన్స్ విభాగంలో అదనపు ఎస్పీగా విధులు నిర్వహించారు. చింతూరు ఏజెన్సీ ప్రాంతంలో పోలీసింగ్, శాంతిభద్రతలు, భద్రతా వ్యవహారాల్లో ఆయనకు అనుభవం ఉంది. అనంతరం పోలవరం ఓఎస్డీగా బాధ్యతలు నిర్వర్తించారు.

**శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యం**

బాధ్యతలు స్వీకరించిన అనంతరం పోలీసు అధికారులతో సమావేశమైన ఎస్పీ పంకజ్ కుమార్ మీనా జిల్లాలోని శాంతిభద్రతల పరిస్థితిపై సమీక్ష నిర్వహించారు. నేర నియంత్రణ, ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు, మహిళల భద్రత, ట్రాఫిక్ నిర్వహణ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు వెల్లడించారు.

మార్కాపురం జిల్లా కొత్తగా ఏర్పడిన నేపథ్యంలో జిల్లాకు పూర్తిస్థాయి పోలీసు యంత్రాంగాన్ని మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దడం, పోలీసు, ప్రజల మధ్య సమన్వయాన్ని పెంపొందించడం, నేరాల నియంత్రణకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించడం కొత్త ఎస్పీ ముందున్న ప్రధాన బాధ్యతలుగా నిలవనున్నాయి. భూ కబ్జాలు, గంజాయి అక్రమ రవాణా, అసాంఘిక కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ పంకజ్ కుమార్ మీనా స్పష్టం చేసినట్లు తాజా నివేదికలు పేర్కొంటున్నాయి. సోషల్ మీడియా వినియోగంపై కూడా అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు.




మార్కాపురం జిల్లాకు పూర్తిస్థాయి తొలి ఎస్పీగా "పంకజ్ కుమార్ మీనా" బాధ్యతలు చేపట్టడంతో జిల్లా పోలీసింగ్‌కు కొత్త దిశ ఏర్పడుతుందనే చర్చ పోలీసు వర్గాల్లో నెలకొంది.

# కొత్తపట్టిసం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం

**సభ్యులకు డివిడెండ్ పంపిణీ**

**సొసైటీ అధ్యక్షులు పూడి వెంకట్రావు**

**పోలవరం మీ వార్త సెప్టెంబర్ 24** పోలవరం కొత్తపట్టిసం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం సభ్యులకు 2018-19 నుంచి 2024-25 ఆర్థిక సంవత్సరం వరకు సంఘం ఆర్జించిన నికర లాభాల నుంచి డివిడెండ్ పంపిణీ కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించారు. ఆయా సంవత్సరాల్లో సభ్యులు సంఘంలో నిల్వ ఉంచిన షేర్ ధనంపై డివిడెండ్‌ను సంఘ చైర్‌పర్సన్ పూడి వెంకట్రావు చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందన్నారు. సంఘం మరింత బలోపేతం కావాలంటే స్వంత నిధులను సమకూర్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సభ్యులు సంఘంలో డిపాజిట్లు చేసి పొదుపు అలవర్చుకోవాలని సూచించారు. తద్వారా సభ్యులకు ఆకర్షణీయమైన వడ్డీ ఆదాయం లభించడంతోపాటు సంఘానికి స్వంత నిధులు సమకూరుతాయన్నారు. నిధులు పెరిగితే సభ్యులకు మరిన్ని రుణాలు మంజూరు చేసే అవకాశం ఉంటుందని తెలిపారు. రుణ కార్యకలాపాలు పెరిగి సంఘం అధిక లాభాలు ఆర్జిస్తే భవిష్యత్‌లో సభ్యులకు మరింత ఎక్కువ డివిడెండ్ అందే అవకాశం ఉంటుందని వివరించారు. కార్యక్రమంలో సంఘ పర్సన్స్ సందక గణపతి నాగేశ్వరరావు, మొగలతుర్తి నాగ గణపతి కృష్ణారావు, సీఈఓ కొల్లు యువ చంద్రశేఖర్, సిబ్బంది, సంఘ సభ్యులు పాల్గొన్నారు.





# రోడ్డు ప్రమాదంలో తిరుమలాయపాలెం ఎస్సైకు తీవ్ర గాయాలు

**తల్లాడ మీ వార్త ప్రతినిధి.24.9.2026**

క్షతగాత్రులను పరామర్శించిన కొమ్ము ప్రసాద్ (ఆర్ పి ఐ )పార్టీ ఖమ్మంజిల్లా ప్రెసిడెంట్

తిరుమలాయపాలెం: వినాయక నిమజ్జనం సందర్భంగా పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీసు వాహనాన్ని లారీ ఢీకొన్న ఘటనలో తిరుమలాయపాలెం ఎస్సై కూచిపూడి జగదీష్‌తో పాటు డ్రైవర్ కొత్తపల్లి రాకేష్ తీవ్రంగా గాయపడ్డారు. ఈ ప్రమాదం గురువారం రాత్రి ఒంటిగంట సమయంలో ఖమ్మం--వరంగల్ జాతీయ రహదారిపై తిరుమలాయపాలెం పరిసర ప్రాంతంలోని భవాని హోటల్ సమీపంలో చోటుచేసుకుంది. పెట్రోలింగ్‌లో ఉన్న పోలీసు వాహనాన్ని వెనుక నుంచి వచ్చిన లారీ ఢీకొనడంతో ఎస్సై జగదీష్, ప్రైవేట్ డ్రైవర్ రాకేష్ గాయపడ్డారు. వెంటనే క్షతగాత్రులను ఖమ్మం పట్టణంలోని స్తంభాద్రి ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఎస్సై జగదీష్‌కు గాయాలు కాగా, డ్రైవర్ రాకేష్ తలకు తీవ్ర గాయాలయ్యాయి. ఆయన పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు.

ప్రమాద విషయం తెలుసుకున్న రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా ఖమ్మం జిల్లా అధ్యక్షులు కొమ్ము ప్రసాద్ స్తంభాద్రి ఆసుపత్రికి చేరుకుని ఎస్సై జగదీష్, డ్రైవర్ రాకేష్‌లను పరామర్శించారు.అనంతరం వైద్యులతో మాట్లాడి క్షతగాత్రుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వారికి మెరుగైన వైద్యం అందించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఆసుపత్రి వైద్యులు, సిబ్బందిని కోరారు. ముఖ్యంగా డ్రైవర్ రాకేష్ పరిస్థితి విషమంగా ఉందని తెలుసుకున్న కొమ్ము ప్రసాద్ , అవసరమైతే మెరుగైన వైద్యం కోసం ఉన్నత స్థాయి ఆసుపత్రికి తరలించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.



# వర్షాల నేపథ్యంలో పారిశుధ్య పనులపై అధికారుల పరిశీలన...

**ఎంపీడీవో జి మణికుమారి**

**పోలవరం మీ వార్త సెప్టెంబర్ 24** ఏలూరు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వర్షాల కారణంగా పోలవరం మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో పారిశుధ్య పనులను ఎప్పటికప్పుడు చేపట్టాలని పంచాయతీ అభివృద్ధి అధికారులకు ఎంపీడీవో మణికుమారి సూచించారు. వర్షాల నేపథ్యంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ఈ నేపథ్యంలో పోలవరం మండలంలోని పోలవరం, కొత్త పట్టిసీమ గ్రామాల్లో చేపడుతున్న పారిశుధ్య పనులను ఎంపీడీవో మణికుమారి, డిప్యూటీ ఎంపీడీవో లు పరిశీలించారు. గ్రామాల్లో పారిశుధ్య పరిస్థితులు, డ్రైనేజీలు, వర్షపు నీటి నిల్వలను పరిశీలించి అవసరమైన చోట తక్షణమే శానిటేషన్ పనులు చేపట్టాలని సిబ్బందికి సూచించారు. ప్రజారోగ్యానికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.



ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో రవికుమార్,పోలవరం సెక్రటరీ లక్ష్మీనారాయణ (బాబు) ప్రగడపల్లి సెక్రటరీ బానోతు వెంకటేశ్వరరావు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# రికార్డ్ స్థాయిలో గణనాథుని లడ్డు వేలం.

**వరుసగా రెండోసారి భవానీకి గణనాథుడి లడ్డు**

**టి నర్సాపురం, సెప్టెంబర్ 24 (మీ వార్త విలేఖరి ):**మండల పరిధిలోని మర్రిగూడెం గ్రామంలో బుధవారం ఏర్పాటు చేసిన గణేష్ మండపంలో స్వామివారి లడ్డూ వేలం ఉత్సాహంగా సాగింది. గ్రామానికి చెందిన చాప భవాని రూ.20,516/- లకు లడ్డూ ప్రసాదాన్ని పాట పాడి దక్కించుకున్నారు. గత ఏడాది కూడా భవానీనే గణేష్ లడ్డూను దక్కించుకున్నట్లు స్థానికులు తెలిపారు. గిరిజన ప్రాంతంలో భక్తిభావంతో గణేష్ ఉత్సవాలను నిర్వహించి, లడ్డూకు ఇంత భారీ మొత్తంలో పాట రావడం ఇదే తొలిసారి అని స్థానికులు పేర్కొన్నారు. లడ్డూను దక్కించుకున్న చాప భవానీని గ్రామస్తులు అభినందించారు. తొమ్మిది రోజుల పాటు గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన గణేష్ కమిటీ సభ్యులు, అనంతరం శాస్త్రోక్తంగా స్వామివారి ఊరేగింపు, అన్నసమారాధన తదితర కార్యక్రమాలను నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించిన గణేష్ కమిటీ సభ్యులను, గ్రామస్తులను పలువురు అభినందించారు.



# పాలకొల్లు ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్న క్యాంటీన్ వద్ద రోగులకు పేదలకు ఉచిత భోజనాలు



**పాలకొల్లు ; సెప్టెంబర్ 24 మీ వార్తా జిల్లా ప్రతినిధి.**పాలకొల్లు జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు కుమార్తె, శ్రీజ, అల్లుడు, పవన్ దంపతుల మొదటి సంవత్సర పెళ్లిరోజును పురస్కరించుకుని ఈరోజు పాలకొల్లు ప్రభుత్వ ఆసుపత్రి నందు ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న మొబైల్ అన్న క్యాంటీన్ వద్ద రోగులు, పేదలకు ఉచిత భోజనాలు, మహిళలకు చీరలు, మగవారికి దుప్పట్లు వంటివి మా కుటుంబ సభ్యుల సమక్షంలో అందజేయడం జరిగింది.

# వేములదీవి వడ్డీ వారి మెరక ప్రాంతాలలో అధిక వర్షాలతో నిలిచిన నీటిని తొలగించిన తహశీల్దార్



**నరసాపురం ; సెప్టెంబర్ 24 మీ వార్తా జిల్లా ప్రతినిధి.**నరసాపురం మండలం వడ్డీవారి మెరక, వేములదీవి ప్రాంతాల్లో ఇటీవల కురిసిన అధిక వర్షాలకు పలు ప్రాంతాల్లో నీరు నిలిచిపోవడంతో తహశీల్దార్ ఇ. నాగార్జున ప్రత్యేక చర్యలు చేపట్టారు. జేసీబీ యంత్రాల సహాయంతో కాలువల్లో పేరుకుపోయిన మట్టి, చెత్తను తొలగించి, నిలిచిన వర్షపు నీటిని కాలువల ద్వారా బయటకు తరలించే పనులను ఆయన పర్యవేక్షించారు.ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వెంటనే నీటిని తొలగించాలని సిబ్బందిని ఆదేశించారు. నీరు నిలిచే ప్రాంతాలను గుర్తించి అవసరమైన చోట్ల పారుదల చర్యలు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, గ్రామ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన నూతన ఎస్పీ "పంకజ్ కుమార్ మీనా"

**మార్కాపురం : సెప్టెంబర్ 25 (మీ వార్త జిల్లా ప్రతినిధి)** మార్కాపురం జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన "పంకజ్ కుమార్ మీనా" గురువారం జిల్లా కలెక్టర్ "ఎం.విజయ సునీత" ను మర్యాదపూర్వకంగా కలిశారు. కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్‌కు వెళ్లిన ఎస్పీ పంకజ్ కుమార్ మీనా, కలెక్టర్ విజయ సునీతకు పుష్పగుచ్ఛం అందజేశారు. నూతన ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం తొలిసారిగా కలెక్టర్‌ను కలిసిన సందర్భంగా జిల్లా పరిపాలన, పోలీసు శాఖల మధ్య సమన్వయం, జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ తదితర అంశాలపై ఇరువురు చర్చించినట్లు తెలిసింది. జిల్లాలో శాంతియుత వాతావరణాన్ని కొనసాగించేందుకు పోలీసు, రెవెన్యూ, ఇతర ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయంతో పనిచేయాల్సిన అవసరంపై చర్చ జరిగినట్లు సమాచారం. ప్రజలకు భద్రత కల్పించడం, శాంతిభద్రతలను కాపాడటం, ప్రజల సమస్యలకు స్పందించడం, నేరాల నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలు తదితర అంశాలపై కూడా చర్చించినట్లు తెలిసింది. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసు శాఖ తరఫున ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామని నూతన ఎస్పీ పంకజ్ కుమార్ మీనా పేర్కొన్నట్లు సమాచారం. అదే సమయంలో జిల్లా అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాల అమలులో పోలీసు శాఖ నుంచి అవసరమైన సహకారం అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా కలెక్టర్ విజయ సునీత, ఎస్పీ పంకజ్ కుమార్ మీనా పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. నూతన ఎస్పీ బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో జిల్లా పోలీసు యంత్రాంగం, జిల్లా పరిపాలన మధ్య సమన్వయం మరింత బలోపేతం కానుందనే అభిప్రాయం వ్యక్తమైంది.



# శ్రీరంగపట్నంబురదకాలువను పరిశీలించిన ఎమ్మెల్యే బత్తుల





**ముంపు బాధితులకు పునరావాస చర్యలు**

**కోరుకొండ సెప్టెంబర్ 24 ( మీ వార్త ప్రతినిధి )**గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా కోరుకొండ మండలం శ్రీరంగపట్నం గ్రామ మధ్యలో నుండి వెళ్తున్న రదకాలువపొంగిపొర్లుతూ,రహదారులపైకి ఉధృతంగా వరద నీరు ప్రవహిస్తుంది. మన్యం ప్రాంతాలలో కురిసిన భారీ వర్షాల వల్ల సూరంపాలెం, ముసిరిమిల్లి రిజర్వాయర్ల నుంచి వచ్చిన ఎక్సెస్ నీటితో బురదకాలువ నీటిమట్టం తీవ్రంగా పెరిగింది.సమాచారం అందుకున్న తక్షణమే రాజానగరం నియోజకవరం శాసనసభ్యులుబత్తుల బలరామకృష్ణ శ్రీరంగపట్నం గ్రామం చేరుకుని, ఉధృతంగా ప్రవహిస్తున్న బురదకాలువ ప్రాంతాలను, వరద ముంపుకు గురైన పరిసరాలను స్థానిక అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలోపరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,ఎల్ నినో ప్రభావం మనల్ని చాలా ఇబ్బంది పెడితే, మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రజలకు ఇబ్బంది ఉండకూడదని వరుణుడు వర్షించి, గత మూడు రోజుల నుండి విస్తారంగా వర్షాలు పడుతున్నాయని, వాగులువంకలుపొర్లుతున్నాయి. చెరువులన్నీ కూడా నిండుకుండల్లా కలకలలాడుతున్నాయి. పాడిపంటలుసస్యశ్యామలంగా ఉండబోతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా ఎల్ నినో సమస్యలతో ప్రజలు అల్లకల్లోలమై కరువు తాండవిస్తున్న సమయంలో కూడా, ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న ఒక మంచి సుపరిపాలన చూసి, వరుణుడు కూడా వర్షించి రాబోయే రోజుల్లో ఇబ్బంది ఉండకూడదని, రాబోయే వేసవిలో తాగునీటికి ఇబ్బంది వస్తుంది, పశు వుల నీళ్లకు ఇబ్బంది వస్తుంది, చెరువులుఎండుపోతున్నాయే, ఇప్పుడు మనం సెప్టెంబర్‌లోనే ఎండుపోతే ఇబ్బంది పడతామనే విషయాన్ని ప్రతిరోజూ అనుక్షణం భయపడుతున్న తరుణంలో, వరుణుడు వర్షించి ఈరోజున వర్షాలు కురిపించారు. రాజానగరం నియోజకవర్గంతో పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమంతా కూడా సస్యశ్యామలంగా పాడిపంటలతో అభివృద్ధి చెందడానికి వరుణుడు ఇచ్చినటువంటి ఆయన అనుగ్రహం మరొక విధంగా కూడా ఉపయోగపడి, అన్ని చెరువులు నిండుకుండలా ఉన్నాయి కాబట్టి, రాబోయే సంవత్సరంలో వచ్చే వేసవి కాలంలో కూడా ఏ విధమైన ఇబ్బంది లేకుండా ఉంటుందని భావిస్తున్నాం. సీతానగరం మండలం, సీతానగరంలో కూడా ఒక చెరువు నిండిపోయి,ఆ చెరువులో నుంచి పోటు వచ్చి ఒక వీధి జలమయం అయిపోతే, చెరువు పక్కన గండి కొట్టించి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి అక్కడ చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు.కోరుకొండ మండలంలో శ్రీరంగపట్నం బురద కాలువ సమస్య ఎప్పటి నుంచో ఉందని ఈ విషయమై పలుమార్లు అసెంబ్లీలో కూడా మాట్లాడటం జరిగిందని, గత రెండేళ్లుగా స్థానిక జనసేన, తెలుగుదేశం, భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో కార్యకర్తలందరం కలిసి ఈ కాలువలో పూడికలు తీసి కొంతవరకు జాగ్రత్త చేసుకున్నప్పటికీ కూడా, మన్యం ప్రాంతాలలో కురిసిన భారీ వర్షాల వల్ల సూరంపాలెం రిజర్వాయర్ కానివ్వండి, ముసిరిమిల్లి కానివ్వండి,ఈ కాలువల నుంచి నీరు వస్తుందో, ఆ ఎక్సెస్ వాటర్ అంతా శ్రీరంగపట్నం మీదికి ప్రతి ఏడాది వస్తుంది, ఈ ఏడాది కూడా వచ్చింది. ఎంఆర్ఓ, ఆర్డీఓ స్పందించి, ఎక్కడైతే మునిగే అవకాశం ఉందో, ఎవరికైతే ప్రమాద స్థాయిలో ఇళ్లు ఉన్నాయో, ఆ నివాసితులందరికీ పునరావాసం కల్పిస్తూ వేరే చోట స్కూల్స్ దగ్గరకు మార్చి వాళ్లకు భోజన, వైద్య సదుపాయాలు కల్పించారు. మండల రెవెన్యూ ఆఫీసర్ , ఆర్డీఓ దగ్గరుండి ఏర్పాట్లు చేశారు. ఎవరికీ ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవడం జరిగింది.వరదల దృష్ట్యా అందరూ అప్రమత్తంగా ఉండాలని, ప్రజలు ఎవరూ బయట తిరగొద్దని తెలియజేసారు. ఈరోజు, రేపు వర్షాలు ఎక్కువగా పడే అవకాశం ఉందని, ముందస్తుగా స్కూళ్లకు కలెక్టర్ సెలవులు ప్రకటించారు. అందరూ జాగ్రత్తగా ఉండాలని తెలియజేసారు. శిధిలావస్థలో ఉన్న ఇళ్లల్లో కాకుండా , ఆమోదయోగ్యంగా ఉండి ఇబ్బంది లేని ఇళ్లల్లోనే నివాసం ఉండండి. చెట్ల కింద ఉండొద్దని, బలహీనంగా ఉన్న రేకుల షెడ్ల కింద నివాసం ఉండొద్దని తెలియజేసారు .

ఈ కార్యక్రమంలో రెవెన్యూ, పోలీస్ అధికారులు జనసేన, తెలుగుదేశం,బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తుపాను ప్రభావంతో అప్రమత్తంగా ఉండాలి.

**ప్రజలు అత్యవసరమైతేనే బయటకు రావాలి.**

**తల్లాడ ఎస్సై వెంకటకృష్ణ సూచన.**

**తల్లాడ మీ వార్త ప్రతినిధి.24.9.2026**
బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వలన ఎడతెరిపి లేని వర్షాలు కురుస్తున్న కారణంగా ఈదురుగాలులు కొనసాగే అవకాశం ఉన్న నేపథ్యంలో తల్లాడ మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తల్లాడ ఎస్సై వెంకటకృష్ణ సూచించారు. వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రజలు ముందస్తు జాగ్రత్తలు పాటించాలని ఆయన కోరారు.మత్స్యకారులు ఎట్టి పరిస్థితుల్లోనూ చేపల వేటకు వెళ్లవద్దని, వర్షాలు,గాలుల తీవ్రత ఉన్న సమయంలో చెరువులు,వాగులు, కాలువలు,నీటి ప్రవాహ ప్రాంతాల వైపు వెళ్లకుండా జాగ్రత్త వహించాలని ఎస్సై సూచించారు. ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని కోరారు.అదేవిధంగా వర్షాల సమయంలో విద్యుత్ స్తంభాలు,విద్యుత్ తీగలు,ట్రాన్స్‌ఫార్మర్ల సమీపానికి వెళ్లవద్దని హెచ్చరించారు. అత్యవసరమైతేనే తప్ప ప్రజలు బయటకు రావద్దని, అవసరమైన వస్తువులను ముందుగానే సమకూర్చుకుని సురక్షితంగా ఉండాలని సూచించారు.మండలంలోని మారుమూల ప్రాంతాల్లో ఎక్కడైనా వరదలు, రహదారులపై నీటి ప్రవాహం,చెట్లు విరిగిపడటం, విద్యుత్ సమస్యలు లేదా ఇతర విపత్తుకర పరిస్థితులు ఏమైనా ఎదురైతే ప్రజలు ఆలస్యం చేయకుండా వెంటనే తల్లాడ పోలీస్ కు సమాచారం అందించాలని.ఎస్సై వెంకటకృష్ణ కోరారు. ప్రజల భద్రతే ప్రధాన లక్ష్యంగా తల్లాడ పోలీస్ పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుందని, ఎలాంటి అత్యవసర పరిస్థితి ఎదురైనా ప్రజలు పోలీసులకు సహకరించాలని ఎస్సై వెంకటకృష్ణ తెలిపారు.



# మైనర్ బాలికపై అత్యాచారయత్నం.. నిందితుడికి ఐదేళ్ల జైలు

**రూ.3 వేల జరిమానా.. బాధితురాలికి రూ.10 వేల పరిహారం**

**ప్రకాశం జిల్లా : సెప్టెంబర్ 25 మీ వార్త జిల్లా ప్రతినిధి)**
మైనర్ బాలికపై అత్యాచారయత్నానికి పాల్పడిన కేసులో నిందితుడికి ఐదేళ్ల జైలు శిక్ష, రూ.3 వేల జరిమానా విధిస్తూ పోక్సో కోర్టు న్యాయమూర్తి "కె.శైలజ" బుధవారం తీర్పు వెలువరించారు. దొనకొండ మండలం దొండపాడు గ్రామానికి చెందిన దొండపాటి బ్రహ్మయ్య (37) 2025 ఆగస్టు 9న ఎనిమిదేళ్ల బాలిక పట్ల అసభ్యకరంగా ప్రవర్తించి అత్యాచారయత్నానికి పాల్పడినట్లు పోలీసులకు ఫిర్యాదు అందింది. అప్పటి దొనకొండ ఎస్ఐ త్యాగరాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టి నిందితుడిని అరెస్టు చేశారు. అనంతరం కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. కేసు విచారణలో భాగంగా పోలీసులు సాక్షులను సమయానుసారం కోర్టులో హాజరుపరచగా, స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గొట్టిపాటి శ్రీనివాసరావు ప్రాసిక్యూషన్ తరఫున వాదనలు వినిపించారు. జిల్లా ఎస్పీ మార్గదర్శకత్వంలో ప్రత్యేక పోక్సో మానిటరింగ్ టీం కేసు విచారణను సమర్థవంతంగా పర్యవేక్షించింది. ప్రాసిక్యూషన్ సమర్పించిన సాక్ష్యాధారాలను పరిశీలించిన కోర్టు నిందితుడిని దోషిగా నిర్ధారించింది. ఈ మేరకు సెప్టెంబర్ 24, 2026న పోక్సో కోర్టు న్యాయమూర్తి "కె.శైలజ" నిందితుడికి ఐదేళ్ల జైలు శిక్షతో పాటు రూ.3 వేల జరిమానా విధించారు. బాధితురాలికి నష్టపరిహారంగా రూ.10 వేలు చెల్లించాలని కూడా ఆదేశించారు. కేసు దర్యాప్తును సమర్థవంతంగా నిర్వహించిన అప్పటి దొనకొండ ఎస్ఐ త్యాగరాజు, పోక్సో కోర్టు స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గొట్టిపాటి శ్రీనివాసరావు, కోర్టు లైజన్ సిబ్బందిని ప్రకాశం జిల్లా ఎస్పీ "వి.హర్షవర్ధన్ రాజు" ఐపీఎస్ అభినందించారు.



# స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా హోమ్ కంపోస్టింగ్, త్రిబుల్ ఆర్ కలెక్షన్ డ్రైవ్

**జంగారెడ్డిగూడెం, సెప్టెంబర్ 24 ( మీ వార్త ప్రతినిధి )** మున్సిపల్ పరిధిలోని డాంగే నగర్ లో మరియు మున్సిపల్ కార్యాలయంలో "స్వచ్ఛత హీ సేవా" కార్యక్రమంలో భాగంగా పట్టణ ప్రజలకు పరిశుభ్రత, వ్యర్థాల నిర్వహణపై అవగాహన కల్పించేందుకు హోమ్ కంపోస్టింగ్ అవేర్‌నెస్ మరియు త్రిబుల్ ఆర్ కలెక్షన్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శానిటరీ ఇన్స్పెక్టర్ సిహెచ్ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ఇంటి నుంచి వెలువడే తడి వ్యర్థాలను ఇంటి వద్దే శాస్త్రీయ పద్ధతిలో కంపోస్టింగ్ చేసుకుని, వాటిని మొక్కలకు సహజ ఎరువుగా వినియోగించుకోవచ్చని ప్రజలకు అవగాహన కల్పించారు. తడి, పొడి వ్యర్థాలను వేర్వేరుగా సేకరించి పారిశు ద్ధ్య సిబ్బందికి అందించాలని అవగాహన కల్పించడం జరిగింది. త్రిబుల్ ఆర్ కలెక్షన్ డ్రైవ్లో భాగంగా ఇళ్లలో వినియోగంలో లేని కానీ తిరిగి ఉపయోగించగల వస్తువులను సేకరించేందుకు ప్రజలను ప్రోత్సహించారు. ముఖ్యంగా వినియోగించని లేదా అవసరం లేని దుస్తులు, పుస్తకాలు, పిల్లల బొమ్మలు, గృహోపకరణాలు మరియు ఇతర హౌస్‌హోల్డ్ వస్తువులను పారేయకుండా, అవసరమైన వారికి ఉపయోగపడేలా అందించాలని సూచించారు. ప్రతి కుటుంబం తమ రోజువారీ జీవితంలో పాటించడం ద్వారా చెత్త ఉత్పత్తిని తగ్గించడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించవచ్చని అధికారులు తెలిపారు.




ప్రజల భాగస్వామ్యంతోనే పరిశుభ్రమైన, పచ్చదనంతో కూడిన ఆరోగ్యకరమైన పట్టణాన్ని నిర్మించగలమని, స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాల్లో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని అధికారులు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో సానిటరీ సెక్రెటరీ మున్సిపల్ సిబ్బంది ఉప్మా సిబ్బంది మరియు ప్రజలు పాల్గొన్నారు..

## పెంటపాడు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా జాతీయ సేవా పథకం దినోత్సవం



**పెంటపాడు సెప్టెంబర్ 24 (మీ వార్త ప్రతినిధి)** పెంటపాడు డీ ఆర్ జి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కోలా శ్రీమన్నారాయణ అధ్యక్షత వహించారు.ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో సేవాభావం, సామాజిక బాధ్యత, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను పెంపొందించడంలో జాతీయ సేవా పథకం కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. నాట్ మీ బట్ యు అనే ఎన్ఎస్ఎస్ నినాదానికి అనుగుణంగా విద్యార్థులు సమాజ సేవలో చురుకుగా పాల్గొనాలని సూచించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ జె విజయబాబు మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ ద్వారా విద్యార్థులు సమాజంలోని వివిధ సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి తమ వంతు కృషి చేయాలని అన్నారు. రక్తదానం, స్వచ్ఛత కార్యక్రమాలు, పర్యావరణ పరిరక్షణ, ఆరోగ్య అవగాహన, గ్రామీణాభివృద్ధి వంటి సామాజిక సేవా కార్యక్రమాల్లో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు నిరంతరం పాల్గొంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొని విద్యార్థులకు ఎన్ఎస్ఎస్ సేవా కార్యక్రమాల ప్రాముఖ్యతను వివరించారు. విద్యార్థులు ఎన్ఎస్ఎస్ ప్రతిజ్ఞ చేసి సమాజ సేవకు తమ వంతు కృషి చేయాలని సంకల్పించారు.

## తల్లాడ పట్టణంలో భక్తిశ్రద్ధలతో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు.





**తల్లాడ మీ వార్త ప్రతినిధి.24.9.2026** లిబివిఘ్నేశ్వరుని సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించిన వైరా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాపా. సుధాకర్ గారు, ఆర్యవైశ్య మండల సంఘం అధ్యక్షుడు,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంబూరు మోహన్ రావు తల్లాడ పట్టణం నందు శ్రీ వాసవి కన్వెన్షన్ హాల్ నందు ఆర్యవైశ్య సంఘం వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్న వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన గణనాథుడికి కాపా. సుధాకర్ , నంబూరి మోహన్ రావు ప్రత్యేక పూజలు నిర్వహించి మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రజలందరికీ విఘ్నాలు తొలగి,ఆయురారోగ్యాలు,సుఖసంతోషాలు,శాంతి సమృద్ధులు కలగాలని శ్రీ వినాయకుడిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో వేమిశెట్టి వెంకటేశ్వరరావు, కాపా మహేష్, నంబూరి కనకయ్య, గుండ్ల వెంకటేశ్వర్లు, వేమిశెట్టి నాగన్న, నంబూరి నాగేశ్వరరావు, జవాజి పెద్ద నగేష్, శ్రీను, సర్వేశ్వరరావు వేమిశెట్టి శంకర్, తాళ్ల వెంకటేశ్వర్లు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## ఇందుకూరి రామకృష్ణం రాజు 90వ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న

**పోలవరం**

**ఎంపీపీ సుంకర వెంకటరెడ్డి**



**పోలవరం మీ వార్త సెప్టెంబర్** 24 పిప్పర గ్రామానికి చెందిన మాజీ మంత్రి ఇందుకూరి రామకృష్ణం రాజు 90వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో పోలవరం మండల పరిషత్ అధ్యక్షుడు (ఎంపీపీ) సుంకర వెంకటరెడ్డి పాల్గొన్నారు. రామకృష్ణం రాజుకు పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గూటాల వైఎస్సార్‌సీపీ నాయకులు కరీబండి నాగేశ్వరరావు పాల్గొన్నారు. అలాగే సుంకర బుల్లియ్య కూడా వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. రామకృష్ణం రాజుతో నాయకులు ఆత్మీయంగా మాట్లాడి అభినందనలు తెలిపారు. 90వ జన్మదిన వేడుకల సందర్భంగా అభిమానులు, గ్రామస్తులు శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన సేవలను నాయకులు గుర్తు చేసుకున్నారు. కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో ఘనంగా జరిగింది.

## పాత నూతనగూడెంలో వైభవంగా శ్రీ వరసిద్ధి వినాయక ఊరేగింపు





**పోలవరం మీ వార్త సెప్టెంబర్ 24**
పోలవరం: మండలంలోని పాత నూతనగూడెంలో శ్రీ వరసిద్ధి వినాయక నిమజ్జన వేడుకలు ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. తొమ్మిది రోజులపాటు ప్రత్యేక పూజలు అందుకున్న గణనాథుడిని డీజే సంగీతం, కోలాటాలు, బాణసంచా నడుమ గ్రామ వీధుల్లో ఘనంగా ఊరేగించారు. మహిళలు హారతులు పట్టి స్వామివారిని దర్శించుకున్నారు. యువత 'గణపతి బప్పా మోరియా' నినాదాలతో సందడి చేశారు. అనంతరం గోదావరి నది వద్దకు చేరుకుని సంప్రదాయబద్ధంగా శ్రీ వరసిద్ధి వినాయకుడి నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ పెద్దలు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# ఎడతెరిపి లేని వాన...అధికారులను అప్రమత్తం చేసిన కలెక్టర్ నాగరాణి

**తాడేపల్లిగూడెం సెప్టెంబర్ 24 (మీ వార్త ప్రతినిధి)** గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తున్నందున పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి స్థానిక ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ తో కలిసి గురువారం తాడేపల్లిగూడెం లోతట్టు ప్రాంతాలను పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ కురవాల్సిన వర్షపాతాన్ని పోల్చితే ప్రస్తుతం జిల్లాలో 52 శాతం వర్షపాతం నమోదయిందన్నారు. అయినప్పటికీ ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తుండడంతో చెట్లు, కరెంటు స్తంభాలు విరిగిపడే అవకాశం ఉందని, ప్రజలకు,జనజీవనానికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆమె ఇరిగేషన్, విద్యుత్, రోడ్లు మరియు భవనాలు, విపత్తు నిర్వహణ, రెవెన్యూ, పోలీస్ అధికారులను అప్రమత్తం చేశారు. ఎక్కడైనా చెట్లు, కరెంటు తీగలు,స్తంభాలు తెగి పడినట్లు ప్రజలు గుర్తిస్తే వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేయాలన్నారు. వ్యవసాయం నష్ట నివారణపై వర్షం తగ్గిన వెంటనే అంచనా వేసి తగు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. పట్టణాలలో చెత్తను డంపు చేయడం



ఇబ్బందిగా ఉందన్నారు.తాడేపల్లిగూడెంలో ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ చొరవతో స్థలాన్ని సేకరించడం అభినందనీయమని అన్నారు. త్వరలోనే డంపింగ్ యార్డ్ నిర్మిస్తామని ఆమె తెలిపారు. వేస్ట్ ఎనర్జీ ప్లాంట్ నిర్మాణానికి ఎమ్మెల్యే ప్రయత్నిస్తున్నారని, అందుకు కావాల్సిన తమ వంతు పూర్తి సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఆమె పేర్కొన్నారు. ఆధునిక తాడేపల్లిగూడెం నిర్మాణాభివృద్ధికి ఎమ్మెల్యే చేస్తున్న ఎనలేని కృషి ప్రశంసనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎం ఏసుబాబు, ఆర్డీవో ఎం సూర్యారావు, తహసీల్దార్ ఎం సునీల్ కుమార్, ఏఎంసీ చైర్మన్ చాపల మంగా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# తిరువూరు నియోజకవర్గంలో వర్షం బీభత్సం

**తిరువూరు సెప్టెంబర్ 24 (మీ వార్తా ప్రతినిధి)** తిరువూరు నియోజకవర్గంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలు నిన్న సాయంత్రం 3-4 గంటల పాటు తిరువూరు మండలంలో తీవ్ర ఈదురుగాలుల బీభత్సం సృష్టించాయి. దీని వలన చింతలపాడు గ్రామంలో దాదాపు 70 ఇళ్లు తీవ్ర నష్టపోయాయి. అదేవిధంగా
70 కరెంట్ స్తంభాలు నేలకొరిగి విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. అధికారులు వెంటనే స్పందించి రాత్రికి రాత్రే నష్టపోయిన కుటుంబాలందరినీ గుర్తించి భద్రపరచారు. బాధితులందరికీ ప్రభుత్వ పాఠశాలలో రాత్రి క్యాంపు ఏర్పాటు చేసి వసతి కల్పించారు. ఆర్డీవో, ఎంఆర్వో, ఎండీవో, ఎమ్మెల్యే స్వయంగా సమన్వయం చేస్తూ సహాయక చర్యలు చేపట్టారు. సీఎం ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ స్వయంగా చింతలపాడు గ్రామంలో పర్యటించి నష్టపోయిన ప్రతి ఇంటినీ కలెక్టర్ ప్రత్యక్షంగా పరిశీలించి నష్టం అంచనా
పూర్తిగా నష్టపోయిన వారు కొందరు, పాక్షికంగా ఆస్తి నష్టపోయిన వారు మరికొందరుగా గుర్తించారు.
నష్టం తీవ్రతను బట్టి వర్గీకరించి లెక్కింపు కార్యక్రమం ప్రారంబించి
ఎవరెవరు ఏ స్థాయిలో నష్టపోయారో వారికి అన్ని



విధాలుగా ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు.నష్టం అంచనా పూర్తయిన వెంటనే పరిహారం అందించే దిశగా వేగవంతమైన చర్యలు దెబ్బతిన్న రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థల మరమ్మతులకు కూడా ప్రాధాన్యంత ఉందని బాధితులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం, అధికార యంత్రాంగం పూర్తిగా అండగా ఉన్నారని భరోసా ఇచ్చారు.విద్యుత్ శాఖ సిబ్బందిని రంగంలోకి దించి స్తంభాల పునరుద్ధరణ పనులు ప్రారంభించారు. ప్రజలు అధికారులకు పూర్తి సహకారం అందించాలని, సురక్షిత ప్రాంతాల్లోనే ఉండాలని విజ్ఞప్తి చేశారు. వర్షం తగ్గే వరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర సమాచారం కోసం అధికారులను సంప్రదించాలని
నష్టపోయిన ప్రతి ఒక్కరినీ అన్ని విధాలా ఆదుకుంటామని ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు హామీ ఇచ్చారు.

# దేవాలయాల సమస్యలపై ఎండోమెంట్స్ శాఖ స్పందన

**మచిలీపట్నం సెప్టెంబర్ 24(మీ వార్త ప్రతినిధి)** వి హెచ్ పి కార్యాలయ ప్రముఖులు శ్రీ జొన్నలగడ్డ సుబ్రహ్మణ్యంకు అధికారిక సమాచారం,కృష్ణాజిల్లా: దేవాలయాలకు సంబంధించిన సమస్యల పరిష్కారం కోరుతూ విశ్వహిందూ పరిషత్ కృష్ణాజిల్లా తరఫున సమర్పించిన అర్జీపై ఎండోమెంట్స్ శాఖ నుంచి స్పందన వచ్చింది.ఈ మేరకు వి హెచ్ పి కృష్ణాజిల్లా కార్యాలయ ప్రముఖులు శ్రీ జొన్నలగడ్డ సుబ్రహ్మణ్యం కి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఎండోమెంట్స్ శాఖ నుంచి అధికారిక సందేశం అందింది.అర్జీ నంబర్: కె ఆర్ ఐ 2026092112581 ఎండోమెంట్స్ శాఖ పంపిన సందేశంలో:"మీ యొక్క అర్జీనికె.ఆర్. ఐ.2026092112581 సమస్య పరిష్కరించు అధికారి అసిస్టెంట్ కమిషనర్ ఎండోమెంట్స్ చూడటమైనది, త్వరలోనే సంబంధిత అధికారి ఏ సి ఎండోమెంట్స్
వారు మిమ్ములను సంప్రదిస్తారు."
అని పేర్కొన్నారు. సమర్పించిన అర్జీని అసిస్టెంట్ కమిషనర్ ఎండోమెంట్స్ వారు పరిశీలించినట్లు శాఖ అధికారికంగా తెలియజేసింది. అలాగే, సంబంధిత ఏ సి ఎండోమెంట్స్ అధికారి త్వరలో వి హెచ్ పి ప్రతినిధి బృందాన్ని, అలాగే శ్రీ జొన్నలగడ్డ సుబ్రహ్మణ్యం గారిని సంప్రదించనున్నట్లు శాఖ తెలిపింది. ఎండోమెంట్స్ శాఖ



నుంచి స్పందన రావడాన్ని విశ్వహిందూ పరిషత్ కృష్ణాజిల్లా అధ్యక్షులు డాక్టర్ బూరగడ్డ శ్రీనాథ్ స్వాగతించారు. అర్జీలో పేర్కొన్న దేవాలయాల సమస్యలను సంబంధిత అధికారులు పరిశీలించి, తదుపరి అవసరమైన చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నట్లు తెలిపారు.దేవాలయాల్లో భక్తులకు అవసరమైన మౌలిక వసతులు, పారిశుద్ధ్యం, తాగునీరు, మరుగుదొడ్లు, భద్రత తదితర అంశాలపై సంబంధిత అధికారుల దృష్టికి సమస్యలను తీసుకెళ్లడం కొనసాగిస్తామని డాక్టర్ శ్రీనాథ్ పేర్కొన్నారు.విశ్వహిందూ పరిషత్
కృష్ణాజిల్లా

## దీర్ఘకాలిక పునరావాస చర్యలకు సిద్ధంగా ఉండాలి

**కుకునూరు/ వేలేరుపాడుసెప్టెంబర్ 24(మి వార్తా ప్రతినిధి)** పోలవరం జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ సెలవులో ఉన్న నేపథ్యంలో, జిల్లా అధికారులతో బుధవారం రాత్రి నిర్వహించిన జూమ్ కాన్ఫరెన్స్‌లో గోదావరి, శబరి నదుల వరద ప్రవాహాలపై అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రస్తుతం గోదావరి, శబరి నదుల ప్రవాహాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, రానున్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. శబరి నది నీటిమట్టం సుమారు 44 అడుగులకు చేరుకునే అవకాశం ఉండటంతో పాటు, గోదావరిలో 18--20 లక్షల క్యూసెక్కుల వరకు వరద ప్రవాహం నమోదయ్యే పరిస్థితిని కూడా దృష్టిలో ఉంచుకుని అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.
వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజల రక్షణకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రాణనష్టం, ఆస్తినష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అవసరమైతే దీర్ఘకాలిక పునరావాస, సహాయక చర్యలు చేపట్టేందుకు ముందుగానే ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని, పునరావాస కేంద్రాలు, ఆహారం, తాగునీరు, వైద్య సేవలు, పారిశుద్ధ్యం, రవాణా తదితర ఏర్పాట్లను సిద్ధంగా ఉంచాలని సూచించారు.



వరద పరిస్థితి పూర్తిగా సాధారణ స్థితికి చేరుకునే వరకు అన్ని శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండి, పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని స్పష్టం చేశారు.

## వర్షపు నీటిని బయటకు తరలిస్తున్న రెవెన్యూ సిబ్బంది,పంచాయతీ సిబ్బంది...



**పోలవరం మీ వార్త సెప్టెంబర్ 24** పోలవరం మండలంలోని పాత పట్టిసీమ గ్రామంలో కురిసిన భారీ వర్షాలకు పొలాలు, ఇళ్ల పరిసరాల్లో నిలిచిపోయిన వర్షపు నీటిని బయటకు తరలించే చర్యలు చేపట్టినట్లు పోలవరం మండలం తాసిల్దార్ సాయిరాజు, పాత పట్టిసీమ పంచాయతీ కార్యదర్శి యువ రాజారావు తెలిపారు. నీరు నిలిచిపోవడంతో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పంచాయతీ సిబ్బంది మరియు తహసిల్దార్ సిబ్బంది సహకారంతో నీటిని మళ్లించే పనులు చేపడుతున్నామని తెలిపారు. పారిశుద్ధ్య చర్యలను నిరంతరం పర్యవేక్షిస్తూ, ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పోలవరం మండల టిడిపి అధ్యక్షులు మంగిన వెంకటరమణ, పాత పట్టిసీమ సొసైటీ అధ్యక్షులు నునకాని రాంబాబు, నీటి సంఘం అధ్యక్షులు పాదం ప్రసాద్, పట్నాల నారాయణరావు, గ్రామ రైతులు, రెవెన్యూ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్ర విశ్వవిద్యాలయ ఉత్తమ ప్రోగ్రామ్ ఆఫీసరుగా స్పేసెస్ డిగ్రీ కళాశాల లెక్చరర్ తాతయ్య నాయుడు,,



**పాయకరావుపేట, మీ వార్తా ప్రతినిధి,సెప్టెంబరు 24** : శ్రీ ప్రకాష్ విద్యాసంస్థల అనుబంధ సంస్థ స్పేసెస్ డిగ్రీ కళాశాల కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ లెక్చరర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్, అనకాపల్లి జిల్లా ఎన్ఎస్ఎస్ జిల్లా నోడల్ అధికారి జి తాతయ్య నాయుడు ఆంధ్ర విశ్వవిద్యాలయ ఉత్తమ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ అవార్డును అందుకున్నారు. విశాఖపట్నంలోని ఆంధ్ర విశ్వవిద్యాలయం లా కాలేజీ కోదండరామయ్య బ్లాక్‌లో గురువారం జరిగిన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్ఎస్ఎస్ అధికారి డాక్టర్ ఎం సుధాకర్, ఆంధ్ర విశ్వవిద్యాలయం రెక్టార్ ప్రొఫెసర్ పులిపాటి కింగ్ చేతుల మీదుగా ఈ అవార్డును స్వీకరించారు. విద్యార్థుల్లో సేవాభావం, సామాజిక బాధ్యతను పెంపొందిస్తూ రక్తదాన శిబిరాలు, పారిశుద్ధ్య కార్యక్రమాలు, అవగాహన ర్యాలీలు, పర్యావరణ పరిరక్షణ, సామాజిక సేవా కార్యక్రమాల్లో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను చురుకుగా భాగస్వాములను చేసినందుకుగానూ ఆయన సేవలకు ఈ అవార్డు లభించింది. ఈ సందర్భంగా శ్రీ ప్రకాష్ విద్యా సంస్థల అధినేత సిహెచ్ వి కె నరసింహారావు, సంయుక్త కార్యదర్శి సిహెచ్ విజయ్ ప్రకాష్, స్పేసెస్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ ఆర్ కె రెడ్డితో పాటు అధ్యాపకులు, విద్యార్థులు అభినందించారు. ఈ అవార్డు స్పేసెస్ డిగ్రీ కళాశాలతో పాటు శ్రీ ప్రకాష్ విద్యా సంస్థలకు గర్వకారణమని యాజమాన్యం పేర్కొంది.

## మొదటి ప్రమాద హెచ్చరిక స్థాయికి చేరిన నందమూరి కాలువ

### పరిశీలించిన ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్

**తాడేపల్లిగూడెం సెప్టెంబర్ 24 (మీ వార్త ప్రతినిధి)** అకాల వర్షాల నేపథ్యంలో నందమూరి కాలువ నీటిమట్టం ప్రమాదకరంగా పెరుగుతోంది. కాలువ నీటిమట్టం 29 మీటర్లకు చేరుకొని మొదటి ప్రమాద హెచ్చరిక స్థాయికి చేరడంతో తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ బుధవారం కాలువను స్వయంగా పరిశీలించారు.ఈ సందర్భంగా కాలువలో నీటి ప్రవాహ పరిస్థితులను అధికారులను అడిగి తెలుసుకున్నారు. కాలువకు వరద ఉధృతి పెరిగే అవకాశం ఉందని, ప్రజలు, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని అధికారులకు సూచించారు.వరద పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, అవసరమైన చర్యలు తీసుకోవాలని, లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని ఆదేశించారు. ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా సహాయక చర్యలకు సిద్ధంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏపీ టైలర్స్ ఫెడరేషన్ చైర్మన్ ఆకాశపు స్వామి, ఎంపీడీఓ వి. చంద్రశేఖరం, అడపా ప్రసాద్, పుల్లా బాబీ,మద్దిపాటి రవితేజ,పసల కొండా,చెరుకూరి జగత్ సోమశేఖర్, బేతిన గిరిధర్, కామిశెట్టి శ్రీనివాస్,స్థానిక నాయకులు, రైతులు పాల్గొన్నారు.



## డ్రైనేజీ కాలువ పూడుకుపోయి.. ఇళ్లలోకి వరదనీరు

**వేలేరుపాడు సెప్టెంబర్ 24(మి వార్తా ప్రతినిధి)** : మండలంలోని తాట్కూరుగొమ్ము పంచాయతీ పరిధిలోని జగన్నాధపురం గ్రామంలో డ్రైనేజీ కాలువ పూడుకుపోవడంతో వర్షపు నీరు ఇళ్లలోకి చేరుతోంది. దీంతో నాలుగు ఇళ్లు నీటితో నిండిపోవడంతో బాధిత కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు దుర్కొంటున్నాయి. డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని పంచాయతీ అధికారులకు పలుమార్లు విన్నవించినప్పటికీ స్పందన లేదని బాధితులు ఆరోపిస్తున్నారు. ఇళ్లలోకి నీరు చేరడంతో నిత్యావసర వస్తువులు, ఇంటి సామగ్రి తడిసిపోతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిన్నారులు, వృద్ధులతో ఇబ్బందులు మరింత తీవ్రంగా ఉన్నాయని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పూడుకుపోయిన డ్రైనేజీ కాలువను తక్షణమే శుభ్రం చేయడంతో పాటు, వర్షపు నీరు ఇళ్లలోకి చేరకుండా శాశ్వత పరిష్కారం చూపాలని బాధిత కుటుంబాలు, గ్రామస్తులు కోరుతున్నారు. ఇది లోకల్ న్యూస్ పేపర్‌లో నేరుగా ఉపయోగించుకునే విధంగా కాస్త కుదించి, మరింత వార్తా భాషలో కూడా తయారు చేయవచ్చు.



# ఎడతెరిపి లేని వర్షాలు.. జలమయమైన లోతట్టు ప్రాంతాలు, నీట మునిగిన పంటలు

**జన జీవనానికి తీవ్ర ఇబ్బందులు**

**తాడేపల్లిగూడెం, సెప్టెంబర్ 23 (మీ వార్త)**:గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు తాడేపల్లిగూడెం మండలంలో జనజీవనం స్తంభించిపోయింది. లోతట్టు ప్రాంతాలు పూర్తిగా జలమయమయ్యాయి. పలు గ్రామాల్లో పంటలు నీట మునిగి రైతులు తీవ్రంగా నష్టపోయారు.

150 ఎకరాల్లో మినప పంట నీట మునక:
మండలంలోని పుల్లాయిగూడెం, కృష్ణాపురం గ్రామాల్లో రైతులు ఇటీవల చల్లిన మినప పంట పూర్తిగా నీట మునిగిపోయింది. దీంతో సుమారు 150 ఎకరాల్లో పంట నష్టం వాటిల్లినట్లు రైతులు తెలిపారు. ఎకరాకు సుమారు రూ.6 వేల వరకు పెట్టుబడి నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని కోరుతున్నారు.

కూరగాయల పంటలకు తీవ్ర నష్టం:
లింగారాయుడుగూడెం, దండగర్ర, అప్పారావుపేట, ఉప్పరగూడెం గ్రామాల్లో కూరగాయల పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. మరో 150 ఎకరాల్లో బెండ, మిర్చి తోటలు నీట మునిగి కుళ్లిపోతున్నాయి. అలాగే పామాయిల్ తోటల్లోకి వరదనీరు చేరి నిలిచిపోవడంతో తోటల యజమానులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.చెరువులు పొంగి రోడ్లపైకి వరద..



బొచ్చె చేపలతో జాలర్ల పండగ:
పెదతాడేపల్లిలో ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు చెరువులు పొంగిపొర్లుతున్నాయి. వరదనీరు రోడ్లను తాకుతూ ప్రవహిస్తోంది. ఈ వరదలో స్థానిక జాలర్లు చేపలు పడుతూ సందడి చేస్తున్నారు. ఒక్కొక్కటి 5 నుంచి 7 కేజీల బరువున్న బొచ్చె చేపలు వలల్లో చిక్కుతుండటంతో వాటిని చూసేందుకు బాటసారులు ఆసక్తి చూపుతున్నారు. ఒక్కో చేపను రూ.1000 నుంచి రూ.2000 వరకు కొనుగోలు చేస్తున్నారు.

డ్రైనేజీ లేక కొండ్రుప్రోలు జలమయం:
మండలంలోని కొండ్రుప్రోలు గ్రామంలో వర్షపు నీరు



బయటకు వెళ్లే మార్గం లేకపోవడంతో ప్రధాన రోడ్లన్నీ జలమయమయ్యాయి. సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం వల్ల చిన్నపాటి వర్షం పడినా తమ కాలనీలు ముంపుకు గురవుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మురుగునీటిని బయటకు పంపించేందుకు తీవ్ర అవస్థలు పడుతున్నామని వాపోయారు.ఉప్పరగూడెంలో సహాయక చర్యలు:
ఉప్పరగూడెం గ్రామంలోకి మురుగునీరు పోటెత్తడంతో స్థానిక నాయకులు, పంచాయతీ అధికారులు స్పందించారు. జేసీబీ సహాయంతో మురుగునీరు బయటకు వెళ్లేలా తాత్కాలిక కాలువలు తవ్వి సహాయక చర్యలు చేపట్టారు.

# వైద్య, ఆరోగ్య శాఖ లో పనిచేస్తున్న కాంట్రాక్టు సిబ్బందిని వెంటనే రెగ్యులర్ చేయాలి

**వర్షాన్ని సైతం లెక్కచేయకుండా నిరసన లో పాల్గొన్న స్టాఫ్ నర్సులు**


**కాకినాడ , సెప్టెంబర్ 24 ( మీ వార్త ప్రతినిధి ):**
వైద్య ఆరోగ్య శాఖలో ఏళ్ల తరబడి కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న ఉద్యోగులను వెంటనే రెగ్యులర్ చేయాలని, డిమాండ్ చేస్తూ కాకినాడ జి జి హెచ్ నందు గురువారం స్టాఫ్ నర్సులు వర్షాన్ని సైతం లెక్కచేయకుండా నిరసన చేపట్టారు.. ప్రభుత్వం వెంటనే స్పందించి తమ డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ నెల రోజులు నుండి శాంతియుతంగా వివిధ రూపాల్లో వారు నిరసన కొనసాగిస్తున్నారు.
ఈ సందర్భంగా కాంట్రాక్ట్ ఉద్యోగులు మాట్లాడుతూ, వైద్య ఆరోగ్య శాఖలో కాంట్రాక్టు ఉద్యోగులు ఎన్నో సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తూ ప్రజలకు నిరంతరం వైద్య సేవలు అందిస్తున్నారని తెలిపారు. శాశ్వత ఉద్యోగులతో సమానంగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నప్పటికీ కాంట్రాక్టు ఉద్యోగులుగా కొనసాగడం వల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పేర్కొన్నారు. ఉద్యోగ భద్రత లేకపోవడంతో కుటుంబాలపై ఆర్థిక భారం పడుతోందన్నారు.ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఇతర వైద్య



ఆరోగ్య సంస్థల్లో సిబ్బంది కొరత ఉన్నప్పటికీ కాంట్రాక్టు ఉద్యోగులు సేవలను కొనసాగిస్తూ ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నారని తెలిపారు. కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లోనూ కాంట్రాక్టు వైద్య సిబ్బంది ముందుండి సేవలందించారని గుర్తు చేశారు. తమ సేవలను ప్రభుత్వం గుర్తించి కాంట్రాక్టు ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. కాంట్రాక్టు ఉద్యోగుల కుటుంబాల పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం తక్షణమే సానుకూల నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం శాంతియుతంగా కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు.

# అంగరంగ వైభవంగా కొనసాగిన గణేశుడి శోభయాత్ర





జన్నారం మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో బుధవారం రోజున గణేశుడు శోభాయాత్ర అంగరంగ వైభవంగా కొనసాగింది.తొమ్మిది రోజులు ఘనమైన పూజలు అందుకున్న గణనాథుడు గంగమ్మ ఒడికి చేరుకున్నాడు.పలు మండ పాల వద్ద ఉత్సవ కమిటీ సభ్యులు లడ్డు వేలం నిర్వహించారు. మహిళలు,యువతి యువకులు, చిన్నారులు నృత్యాలు చేస్తూ గణ నాథుడికి ఘనంగా వీడ్కోలు పలికారు. చేరుకున్నాడు.పలు మండ పాల వద్ద ఉత్సవ కమిటీ సభ్యులు లడ్డు వేలం నిర్వహించారు. మండల కేంద్రంలో ని ఆర్యవైశ్య సంఘం మరియు వర్తక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన లడ్డు వేలంలో మాదంశెట్టి భూమేష్ అండ్ బ్రదర్స్ పాల్గొని రూపాయలు 41 వేలకు లడ్డూను దక్కించుకున్నారు.ఆ గ గణనాథుడి వద్ద శోభాయాత్ర నిమజ్జనం కోసం వాహనాన్ని అలంకరించిన తీరు , మహిళలు, యువతీ యువకులు చిన్నారులు చేసిన నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి.శోభాయాత్ర అనంతరం సమీపంలోని చెరువులు గోదావరిలో గణేషుడిని నిమ్మజ్జనం చేశారు.భారీ వర్షం పడిన, కరెంట్ లేకపోయినా గణేశుడి శోభయాత్ర మాత్రం భక్తి శ్రద్ధలతో అంగరంగ వైభవంగా కొనసాగింది,శోభాయాత్ర సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఎస్సై ఉదయ్ కిరణ్ ఆధ్వర్యంలో యంత్రాంగం కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు.

# ంషన్ కార్డులు... తర్వాత ఫించన్లు

**హైదరాబాద్ :** తెలంగాణ రాజకీయాల్లో కేవలం రాజకీయంగా విపక్షాలకు ముచ్చెమటలు పట్టించడమే కాకుండా సామాన్య ప్రజలకు పథకాలు విస్తృతంగా అందించి క్షేత్రస్థాయిలో పట్టు పెంచుకునేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోంది. ఇప్పటికే దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న లక్షలాది కొత్త రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియను విజయవంతంగా పట్టాలెక్కించిన కాంగ్రెస్ సర్కార్.. ఇప్పుడు మరో సంచలన నిర్ణయం దిశగా అడుగులేసింది. రాష్ట్రవ్యాప్తంగా ఎదురుచూస్తున్న అర్హులందరికీ అక్టోబర్ నుంచే కొత్త సామాజిక పింఛన్లు మంజూరు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. రాబోయే దసరా పండుగకు ముందే లబ్ధిదారుల చేతుల్లో ఈ పింఛన్ నగదు ఉండేలా చూడాలని అధికారులకు అత్యున్నత స్థాయి నుంచి స్పష్టమైన ఆదేశాలు జారీ అయ్యాయి.ఈ మేరకు క్షేత్రస్థాయిలో దరఖాస్తుల పరిశీలన, వెరిఫికేషన్ ప్రక్రియను శరవేగంగా పూర్తి చేయాలని పంచా యతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు ఆదేశాలు అందాయి. ఎక్కడా చిన్నపాటి జాప్యానికి కూడా తావులేకుండా, అవసరమైతే మండల, గ్రామ స్థాయిల్లో అదనపు సిబ్బందిని యుద్ధప్రాతిపదికన నియమించుకోవాలని ప్రభుత్వం అధికార యంత్రాంగానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్క అర్హుడికి పెన్షన్ అందేలా పూర్తి పారదర్శకతతో రికార్డులను సిద్ధం చేయాలని, ఎవరి వద్ద నుంచి ఎలాంటి సిఫార్సులు ఆశించకుండా అర్హతే ప్రామాణికంగా లబ్ధిదారుల తుది జాబితాను ఖరారు చేయాలని అధికార వర్గాలు ఆదేశించాయి.సమాజంలో అత్యంత నిస్సహాయ స్థితిలో ఉన్న ఒంటరి మహిళలు, వితంతువుల పింఛన్ దరఖాస్తులపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో

# గౌరవ జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు..

ఏలూరు జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలు మరియు ప్రతికూల వాతావరణ పరిస్థితుల దృష్ట్యా, విద్యార్థులు యొక్క భద్రత, క్షేమం మరియు శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని, వారి భద్రతను నిర్ధారించే ముందుజాగ్రత్త చర్యగా జిల్లాలోని అన్ని మేనేజ్మెంట్ ల మరియు అన్ని కేటగిరీల విద్యాసంస్థలకు సెప్టెంబర్ 25వ తేదీని(25.09.2026) పరిహార సెలవు దినంగా(ఌశీఎజూవఅయ్‌శీతీఎ ష్ట్రశీశ్రీఱఅఖుఎ ) గా ప్రకటించడం అయినది అని తెలియజేస్తున్నాము.
మరియు తేదీ 25.09.2026 అనగా రేపు నిర్వహించవలసిన డి వార్మింగ్ డే ను సోమవారం అనగా తేది 28.09.2026 నాడు నిర్వహించవలసిందిగా జరిగిన మార్పును గుర్తించి తదనుగుణంగా క్షేత్రస్థాయి సిబ్బందికి తగిన ఆదేశాలు ఇవ్వవలసిందిగా డివైఈవోలు మరియు ఎంఈఓ లను ఆదేశించడం అయినది
జిల్లా విద్యాశాఖ అధికారి, ఏలూరు

## ఎడతెరిపి లేని వానతో కూలిన భారీ వృక్షం

**జనసేన నాయకుల చొరవతో తొలగించిన మున్సిపల్ సిబ్బంది**



**తాడేపల్లిగూడెం సెప్టెంబర్ 24 (మీ వార్త ప్రతినిధి)** తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ ఆదేశాల మేరకు పట్టణంలో ముందస్తు చర్యలు చేపట్టారు.పట్టణంలోని 35వ వార్డుతో సహా అన్ని వార్డుల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని, పరిస్థితిని పర్యవేక్షించాలని జనసేన పట్టణ అధ్యక్షుడు వర్తనపల్లి కాశీని ఎమ్మెల్యే ఆదేశించారు.ఇందులో భాగంగా పట్టణంలోని 22వ వార్డులో భారీ వృక్షం కూలిపోయింది. ఈ విషయాన్ని 22వ వార్డు ఇంచార్జి, జిల్లా కార్యదర్శి మద్దాల మణికుమార్ పట్టణ అధ్యక్షుడు వర్తనపల్లి కాశీకి తెలియజేయడంతో వెంటనే స్పందించారు.వర్తనపల్లి కాశీ మున్సిపల్ సిబ్బందిని ఘటనా స్థలానికి పిలిపించి, వెంటనే సహాయ చర్యలు చేపట్టి కూలిన భారీ వృక్షాన్ని తొలగించారు. దీంతో ఆ మార్గంలో ప్రజల రాకపోకలకు ఇబ్బందులు ఇబ్బంది తొలగిపోవడంతో వారంతా ఎమ్మెల్యే బొలిశెట్టికి, వర్తనపల్లి కాశీకి, మణికుమార్ కి ధన్యవాదాలు తెలిపారు.

## ఏలూరు, సెప్టెంబర్ - 24...
## ఏలూరులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రతి గురువారం ఉచిత వైద్య శిబిరం





ద్వారా అవసరార్థులకు నిరాటంకంగా వైద్య సేవలు అందుతూనే ఉన్నాయి. ఇదేక్రమంలో ఈ గురువారం కూడా ఏలూరు పవర్ పేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన వైద్య శిబిరానికి ప్రజల నుండి అనూహ్య స్పందన లభించింది. వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన ప్రజలు శిబిరంలో వైద్య సేవలు పొందారు. వైద్యులు, వైద్య శిబ్బంది శిబిరానికి విచ్చేసిన వారికి అవసరమైన వైద్య పరీక్షలు, రక్త పరీక్షలను చేశారు. ఈ సందర్భంగా వైద్య శిబిరం కొనసాగుతోన్న తీరును టీడీపీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే బడేటి చంట స్వయంగా పర్యవేక్షించారు. శిబిరానికి విచ్చేసిన వారితో ఆప్యాయంగా మాట్లాడి, వారికి ధైర్యం చెప్పారు. అనంతరం అవసరార్థులకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. దీంతో ఉచిత వైద్య సేవలు పొందిన వారంతా సంతోషం వ్యక్తం చేశారు. ఇదేసమయంలో ఒక మహిళలకు ఎమ్మెల్యే చంటి కుట్టు మిషన్‌ను పంపిణీ చేశారు. కార్యక్రమంలో గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్రాజు, టీడీపీ జిల్లా మీడియా కో-ఆర్డినేటర్ చల్లా వెంకట సత్యవరప్రసాదరావు, ఈడా చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, టీడీపీ నగర అధ్యక్షులు చోడే వెంకటరత్నం, కార్యదర్శి రెడ్డి నాగరాజు తదితరులు పాల్గొన్నారు...

## మృతురాలు కుటుంబానికి ఆర్థిక సహాయం

**దావోజీపాలెం పిఎసిఎస్ అధ్యక్షులు కాగిత నాగేశ్వరరావు**



**పెడన సెప్టెంబర్ 24(మీ వార్త ప్రతినిధి)** పెడన మండలం నందిగామ ఎంపీటీసీ బొడ్డు గురునాదం భార్య గురువారం అనారోగ్యం తో మృతి చెందింది.దావోజిపాలెం బ్యాంకు ప్రెసిడెంట్ కాగిత నాగేశ్వరావు మృతురాలి కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమం లో నందిగామ బ్యాంకు ప్రెసిడెంట్ యరగని నాగరాజు కూడా పాల్గొన్నారు.

## పెడన లో వర్షపు నీటితో జలమయమైన రోడ్లు..

**కమిషనర్ పర్యవేక్షణ**



**పెడన సెప్టెంబర్ 24(మీ వార్త ప్రతినిధి )** గత రెండు రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలతో పెడన పట్టణంలోని పలు ప్రధాన రహదారులు, లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. దీంతో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టారు. మున్సిపల్ కమిషనర్ డి.కొండయ్య జలమయమైన ప్రాంతాలను స్వయంగా పర్యవేక్షిస్తూ, నిలిచిన వర్షపు నీటిని డ్రైనేజీల ద్వారా బయటకు పంపించేలా సిబ్బందిని అప్రమత్తం చేశారు. డ్రైనేజీల్లో నీటి ప్రవాహానికి అడ్డంకులు లేకుండా చర్యలు చేపట్టాలని సిబ్బందికి సూచించారు. కమిషనర్ పర్యవేక్షణలో పారిశుధ్య సిబ్బంది వర్షపు నీటిని తొలగించే పనులు కొనసాగిస్తున్నారు.

# రిమ్స్ ఘటనపై ప్రభుత్వం వెంటనే స్పందించింది

**బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తున్నాం**
**బాధిత చిన్నారుల కుటుంబాలకు ప్రభుత్వం పూర్తి స హకారం**
**ఘటనపై రాజకీయాలు చేయడం సరికాదు**
**ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్**



**ఆదిలాబాద్ :** ఆదిలాబాద్ రిమ్స్ ఆసుప త్రిలో జరిగిన అగ్ని ప్రమాదం నేపథ్యంలో ఖానాపూర్ ఎమ్మెల్యే, నిర్మల్ జిల్లా డీసీ సీ అధ్యక్షులు వెడ్మ బొజ్జు పటేల్ గురు వారం రిమ్స్ ఆసుపత్రిని సందర్శించారు. ప్రమాదం అనంతరం ప్రైవేట్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న చిన్నారులను పరామ ర్శించి, వారి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. చిన్నారులకు మెరుగైన వైద్యం అందించాలని, వారి ఆరోగ్య ప రిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని వైద్యులకు సూచించారు. ఈ విషాద ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారని ఎమ్మెల్యే తెలిపా రు. సంబంధిత శాఖ మంత్రి తో మాట్లాడి, వెంటనే సంఘటన స్థలానికి వెళ్లి పరిస్థి తిని సమీక్షించాలని సీఎం సూచించారని చెప్పారు. సీఎం ఆదేశాల మేర కు మంత్రి కూడా రిమ్స్ ఆసుపత్రిని సందర్శించి ఘటనపై అధికారు లను అడిగి వివరాలు తెలుసుకున్నారని పేర్కొన్నారు. ఇలాంటి విషాదకర ఘటన జరిగిన సమయంలో బాధిత కుటుంబాలకు అండగా నిలవాల్సింది పోయి ప్రతిపక్షాలు అనవసరంగా ప్రభుత్వం పై బురదజల్లే ప్రయత్నం చేయడం సరికాద ని ఎమ్మెల్యే అన్నారు. బి ఆ ర్ ఎస్, టి ఆర్ఎస్ నాయకు లు నోటికి వచ్చిన విధంగా తప్పుడు సమాచారంతో ముఖ్యమంత్రి పై, రాష్ట్ర ప్ర భుత్వంపై నిందలు వేయ డం బాధ్యతారాహిత్యమని పేర్కొన్నారు. ఇలాంటి ఘటనల సమయం లో మానవతా దృక్పథంతో స్పందించి బాధిత కుటుంబాలకు అండ గా నిలవాలని, రాజకీయ స్వలాభం కోసం బాధితుల ఆవేదనను రాజకీయ అంశంగా మార్చడం సరికాదని ఎమ్మెల్యే సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం వైద్యం, విద్య రంగాలకు ప్రత్యేక ప్రాధాన్య తనిస్తూ పనిచేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ ఘట నలో మృతి చెందిన చిన్నారుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున పరిహారం అందించడంతో పాటు, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు.అలాగే అర్హత ఉన్న కుటుంబ సభ్యులకు అవుట్‌సోర్సింగ్ ఉద్యోగాల కల్పనకు సంబంధించి మంత్రి తో మాట్లాడి, సాధ్యమైనంత మేరకు స హాయం అందించేందుకు కృ షి చేస్తామని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆదిలాబాద్ డిసిసి అధ్యక్షుడు నరేష్ జా దవ్, జిల్లా ప్రధాన కార్య దర్శి ఏనుగు లక్ష్మారెడ్డి, ఎస్సి సెల్ అధ్యక్షుడు పరమేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.


# గణపతి నిమజ్జనంలో నిబంధనలు ఉల్లంఘిస్తేకఠినచర్యలు




ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్. జీవన్ రెడ్డి

**అనుమతి లేకుండా ఏర్పాటు చేసిన డీజేలు, సౌండ్ సి స్టమ్‌లపై కేసులు**
**కచ్కంటి, భరంపూర్ గ్రామాల్లో డీజేలు, వాహనాలు సీజ్**
**30 పోలీస్ యాక్ట్, సుప్రీంకోర్టు మార్గదర్శకాలు తప్పనిస రిగా పాటించాలి**

గణపతి నిమజ్జన ఉత్సవాలు ప్రశాంతంగా, ఎలాంటి అవాం ఛనీయ ఘటనలకు తావులేకుండా నిర్వహించేం దుకు పోలీసులు పటిష్టమై న బందోబస్తు ఏర్పాటు చేసి నట్లు ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్. జీవన్ రెడ్డి తెలిపారు. నిమజ్జన కార్యక్రమాల సంద ర్భంగా అనుమతి లేకుండా డీజేలు ఏర్పాటు చేసి అధిక శబ్దంతో ప్రజలకు అసౌక ర్యం కలిగిస్తూ, ప్రజా ప్రశాంతతకు భంగం కలిగించే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. సెప్టెంబర్ 23న కచ్కంటి గ్రామంలో గణపతి నిమజ్జన బందోబస్తు సందర్భంగా అనుమతి లేకుండా వాహనంలో డీజే సౌండ్ సిస్టమ్ ఏర్పాటు చేసి అధిక శబ్దంతో వినియోగిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. పోలీసు సిబ్బంది ఫిర్యాదు మేరకు డీజే యజమాని వావల్కర్ కళ్యాణ్, యాదవ్ పై ఆదిలాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి చట్టపరమై న చర్యలు చేపట్టా ్టరు. తలమడుగు పోలీస్ స్టేషన్ పరిధిలోని భరంపూర్ గ్రామంలో గణపతి నిమజ్జన ఉత్సవాల సందర్భంగా రెండు గణపతి మండపాల మధ్య డీజే సౌండ్‌పై పోటీ ఏర్పడి, గొడ వలకు దారితీసే పరిస్థితులు ఏర్పడినట్లు పోలీసులు గుర్తించారు. పోలీసుల ఆదేశాలను ఉల్లం ఘిస్తూ డీజేలు నిర్వహి స్తున్న ముగ్గురిపై




కేసు నమో దు చేసి, రెండు డీజే సౌండ్ సిస్టమ్‌లతో పాటు బొలెరో మ్యాక్స్ వాహనా న్ని సీజ్ చేశారు.గణపతి నిమ జ్జన ఉత్సవాల సంద ర్భంగా డీజేలు ఏర్పాటు చేయాలంటే ముంద స్తు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని డీ ఎస్పీ స్పష్టం చేశారు. 30 పోలీస్ యాక్ట్, సుప్రీంకోర్టు మార్గ దర్శకాలను ఉల్లంఘి స్తూ అధిక శబ్దంతో డీజేలు నిర్వహించడం, పోలీసుల సూచనలు పాటించక పోవడం, ఇతర మండపాలతో పోటీకి దిగడం లేదా గొడవ లకు దారితీసే విధంగా వ్యవహరించడం వంటి చర్యలను ఉపేక్షించబోమని తెలిపారు. ప్రజ లందరూ పోలీసులకు సహకరిస్తూ గణపతి నిమజ్జన కార్యక్రమాలను భక్తి భావంతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని, నిబంధన లు ఉల్లంఘిం చేవారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# దసరా నాటికి పదవులు పంపకం

**నల్గొండ :** రాష్ట్రంలో రాజకీయ పరిణామాలు వేగంగా మారుతున్న తరుణంలో, అధికార కాంగ్రెస్ పార్టీ అందుకు తగ్గట్టు ప్రణాళికలు రచిస్తోంది. పార్టీ కోసం కష్టపడి పని చేసిన నాయకులు, కార్యకర్తలకు త్వరలోనే పదవుల పంపిణీకి ఏర్పాట్లు చేస్తోంది. దసరా పండుగను పురస్కరించుకుని రాష్ట్రంలోని వివిధ కార్పొరేషన్లు, నామినేటెడ్ పదవులను భర్తీ చేయడానికి పార్టీ అధిష్టానం, రాష్ట్ర నాయకత్వం ముమ్మర కసరత్తు చేస్తున్నాయి. రాబోయే ఎన్నికల వ్యూహంలో భాగంగా ఈ నియామకాలు అత్యంత ప్రాధాన్యత సంతరించుకున్నాయి.వచ్చే అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని కాంగ్రెస్ పార్టీ ఇప్పటి నుంచే పావులు కదుపుతోంది. క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా నామినేటెడ్ పోస్టుల భర్తీ ప్రక్రియ సాగుతోంది. ఇందులో భాగంగానే వివిధ ప్రభుత్వ కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లు, సహకార సంఘాలు, ఖంఅూ, మార్కెట్ కమిటీలకు చైర్మన్లు, వైస్ చైర్మన్ల నియామక ప్రక్రియను వేగవంతం చేశారుఇటీవల ఢిల్లీ పర్యటనలో ఏఐసీసీ తెలంగాణ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తదితరులు పార్టీ అధిష్టానంతో సుదీర్ఘంగా చర్చలు జరిపారు. ఈ భేటీలో ఆశావహుల జాబితాను హైకమాండ్‌కు సమర్పించినట్లు తెలుస్తోంది. సీఎం రేవంత్ రెడ్డితో సంప్రదింపులు జరిపిన తర్వాత ఈ నియామకాలపై తుది నిర్ణయం వెలువడనుంది. విజయదశమి నాటికి ఈ ప్రక్రియను పూర్తి చేసి, కార్యకర్తలకు దసరా కానుకగా అందించాలని పార్టీ భావిస్తున్నట్లు సమాచారం.గత ఎన్నికల నుంచి పార్టీకి అంకితభావంతో పనిచేసిన సీనియర్ నాయకులు, గ్రాస్‌రూట్ కార్యకర్తలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణయించారు. అదే సమయంలో పార్టీలోకి కొత్తగా చేరిన నాయకులకు సుమారు 20 శాతం మేర ప్రాతినిధ్యం కల్పించే అవకాశం ఉంది. అలాగే సామాజిక సమతుల్యతను కాపాడడంలో భాగంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు, మహిళలకు సముచిత స్థానం కల్పించనున్నారు. పార్టీ సంస్థాగత బలోపేతంలో భాగంగా ఖాళీగా ఉన్న పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్స్ వంటి ఇతర కీలక పదవులను కూడా భర్తీ చేసే ఆలోచనలో నాయకత్వం ఉన్నట్లు తెలుస్తోంది.మొత్తానికి.. దసరా పండుగ వేళ కాంగ్రెస్ పార్టీ ప్రకటించబోయే ఈ నామినేటెడ్ పదవుల జాబితా పార్టీలో నెలకొన్న అసంతృప్తులను తొలగించి, శ్రేణుల్లో జోష్ నింపుతుందనే అంచనాలు వెలువడుతున్నాయి. రాబోయే రాజకీయ పోరుకు ఈ నియామకాలు ఒక బలమైన పునాదిగా మారుతాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు

## పరిమెళ్ళ హాస్టల్ ను సందర్శించిన కలెక్టర్ నాగరాణి



**పెంటపాడు ,సెప్టెంబర్ 24 (మీ వార్త ప్రతినిధి)** పెంటపాడు మండలం, పరిమెళ్ల గ్రామంలోని సాంఘిక సంక్షేమ శాఖ ప్రభుత్వ బాలుర వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆకస్మికంగా తనిఖీ చేశారు. వసతి గృహం లోని విద్యార్థుల సౌకర్యాలు, విద్యాభ్యాసం తదితర అంశాలను పరిశీలించారు. విద్యార్థులు తాము అభ్యసించిన సబ్జెక్టులకు సంబంధించి ప్రశ్నలను అడిగి ప్రతిభను తెలుసుకున్నారు. విద్యార్థులకు అందించిన టవల్స్, దుప్పట్లు, ష వంటి పరికరాలను స్వయంగా పరిశీలించారు. విద్యార్థులు చిన్ననాటి నుంచే విద్యార్థులు తోటి వారి పట్ల ప్రేమ అభిమానాలు ఉండేలా ప్రవర్తించాలని విద్యార్థులకు హితవు పలికారు. విద్యార్థులు శ్రద్ధగా చదువుకొని తమ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని తెలిపారు. విద్యార్థులచే స్వయంగా పాఠ్యాంశాలను చదివించి విద్యా ప్రమాణాలను అంచనా వేశారు. విద్యార్థులు తరచూ లైబ్రరీ లకు వెళ్లి పుస్తకాలను అభ్యసించడం అలవాటుగా చేసుకోవాలని అన్నారు. మంచి పుస్తకాలు చదవడం వలన జ్ఞానం పెంపొంది ఉత్తమ పౌరులుగా ఎదుగుతారని తెలిపారు. విద్యార్థులను జాగ్రత్తగా పర్యవేక్షించాలని హాస్టల్ వార్డెన్ రామకృష్ణకు సూచించారు. ఈ పర్యటనలో తాడేపల్లిగూడెం పురపాలక సంఘం స్పెషల్ ఆఫీసర్, ఆర్డీవో ఎం సూర్యారావు, ఎమ్మార్వో వై రవికుమార్, ఎంపీడీవో ఎం వెంకటేష్, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి అరుణ కుమారి, మాజీ ఎంపీపీ కట్టుబోయిన వెంకటలక్ష్మి కృష్ణ ప్రసాద్, అచ్యుత సత్యనారాయణ, కొవ్వూరి లక్ష్మణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికల 29 నిర్వహించబడతాయి--- మండల విద్యాధికారులు



**రాజోలు, సెప్టెంబర్ 24 (మీ వార్త విలేఖరి)** పాఠశాల యాజమాన్య5 కమిటీ (ఎస్ఎంసి ) పునర్వ్యవస్థీకరణలో భాగంగా ఈనెల 29 న అన్ని పాఠశాలలలో ఎస్ఎంసి ఎన్నికలు నిర్వహించబడతాయాని మండల విద్యాశాఖాధికారులు గుబ్బల నరసింహమూర్తి, టీఎస్కేడి ప్రసాద్ లు సంయుక్తంగా తెలిపారు. ఈ మేరకు గురువారం వారు మాట్లాడుతూ ఇప్పుడున్న పేరెంట్ యాజమాన్య కమిటీ కాలవ్యవధి పూర్తయినందున కొత్త పేరెంట్ యాజమాన్య కమిటీని ఏర్పాటు చేసేందుకు ఈ నెల 15 వ తేదిన నోటిఫికేషన్ జారీ చేయడం జరిగిందని, తల్లిదండ్రుల ఓటర్ జాబితాను ఈనెల 18 వ తేదీన ప్రతి పాఠశాల నోటీస్ బోర్డు లోనూ మరియు పంచాయతీ నందు ప్రదర్శించడం జరిగిందని ఈ తల్లిదండ్రుల ఓటరు జాబితాలో ఏమైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే ఈ నెల 25 వ తేదీన ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట లోపు తెలియజేయాలని తుది జాభితాను అదే రోజు మధ్యాహ్నం 3.00 గంటలకునోటీస్ బోర్డు లో ప్రదర్శించడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 29 వ తేదీన ఉదయం 7.00 నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యుల ఎన్నిక జరుగుతుందని అనంతరం మధ్యాహ్నం 2.00 ఛైర్పర్సన్, వైస్ ఛైర్పర్సన్ సభ్యుల ఎన్నిక జరుగుతుందని అనంతరం ప్రమాణ స్వీకారం జరుగుతుందని అదేరోజు మధ్యాహ్నం 3.00 నుండి 3.30 గంటల వరకు మొదటి పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యుల సమావేశం జరుగుందని తెలియచేసారు.

## సుందరగిరి ఊర చెరువు గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు..

**ఉర చెరువు మత్తడి పొంగిపొర్లుతుండడంపై సర్పంచ్ జంగ శిరీష రమణారెడ్డి హర్షం..**



**చిగురుమామిడి సెప్టెంబర్ 20 (మీ వార్త విలేకరి):** మండలంలోని సుందరగిరి గ్రామంలోని ఊర చెరువు మత్తడి పడి,పొంగిపొర్లుతున్న సందర్భంగా గ్రామ పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో సర్పంచ్ జంగ శిరీష రమణారెడ్డి గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ జంగ శిరీష రమణారెడ్డి మాట్లాడుతూ ఈ సంవత్సరం సమృద్ధిగా వర్షాలు కురవడం వల్ల గ్రామంలో తాగునీటికి కానీ,సాగునీటికి కానీ ఎలాంటి ఇబ్బంది లేకుండా పోయిందని హర్షం వ్యక్తం చేశారు.రాబోయే రోజుల్లో పంటలు బాగా పండి, రైతులందరూ సుఖసంతోషాలతో, ఆనందంతో వర్ధిల్లాలని కోరుకుంటూ తాము ఈ పూజా కార్యక్రమాన్ని చేపట్టినట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మెడబోయిన రాజు,వార్డు సభ్యులు వంతడుపుల దిలీప్ కుమార్, శ్రీమూర్తి శ్రీనివాస్, మంథని ప్రియాంక మహేందర్, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు గందే సంతోష్ కుమార్,మాజీ దేవస్థానం చైర్మన్ గందే సంపత్ కుమార్, పెసరు శ్రీనివాస్, మారుపాక రమేష్, సుంకరి శ్రీనివాస్, కక్కెర్ల వీరకుమార్, పాలకేంద్రం చైర్మన్ పిట్టల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## మాజీమంత్రి రామకృష్ణంరాజు జు సత్కరించిన ఎమ్మెల్యే అంజిబాబు



భీమవరం: సెప్టెంబర్ 24: మీ వార్త: రాజేష్ కుమార్ స్టాఫ్ రిపోర్టర్: సీనియర్ నాయకులు మాజీ మంత్రి ఇందుకూరి రామకృష్ణంరాజు 91వ సంవత్సరం పుట్టినరోజు వేడుకలను పిప్పరలో గురువారం నిర్వహించారు. రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) పాల్గొని వారిని సత్కరించి పుట్టినరోజు శు భాకాంక్షలు తెలియజేశారు.

Edited Printed Published & Owned by U. SHEKHAR. And Printed at Mani Raghava Printers, #A-20, Vambay Colony, Hyderabad, Rajendranagar, Rangareddy, Telangana.
Published at Manikanta Publications, H.No. 3-67/3/66, Netaji Nagar, Nallagandla, Serilingampally, Rangareddy (Dist), Telangana, EDITOR U.SHEKHAR, RNI. NO. TEL/2018/77112